ప్రజాశక్తి
శనివారం 20 ఏప్రిల్ 2024
1

అనంతపురం

శ్రీ సత్యసాయి

రాయలసీమకు అన్యాయం



బహిరంగ సభలో అభివాదం చేస్తున్న చంద్రబాబు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి
కణేకల్లు

రాయలసీమలో అత్యధిక సీట్లు గెలిపిస్తే, ఈప్రాంతానికి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అడుగడుగునా అన్యాయం చేశారని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు విమర్శించారు. అనంతపురం జిల్లా రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం కణేకల్ మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం ప్రజాగళం సభను నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న చంద్రబాబునాయుడు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. రాయలసీమలో 52 సీట్లు ఉంటే 49 సీట్లలో వైసిపిని గెలిపిస్తే ఈ ప్రాంతాభివృద్ధి ఏమి చేసాడని ప్రశ్నించారు. హంద్రీనీవాను పూర్తి చేయలేదని విమర్శించారు. ఈ ప్రాంతానికి ఉంతకల్లు ప్రాజెక్టును పూర్తి చేస్తామని, కుదురేముఖ్ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని

బహిరంగ సభకు హాజరైన టిడిపి శ్రేణులు, అభిమానులు

- సిఏఏ బిల్లుకు మద్దతిచ్చింది జగన్ కాదా..?
- మొట్టమొదటి సంతకం మెగా డీఎస్సీ పైనే
- ప్రజాగళం సభలో చంద్రబాబునాయుడు

ఎన్నికలకు ముందు జగన్మోహన్‌రెడ్డి హామీనిచ్చాడని గుర్తుచేశారు. దీన్ని పూర్తి చేయలేదని దుయ్యబట్టారు. ఈ ఐదేళ్లలో రెండు వేల కోట్లు కూడా హంద్రీనీవాకు ఖర్చు చేయలేదన్నారు. భైరవానితిప్ప ప్రాజెక్టును

మిగతా 3లో

అనంత అసిస్టెంట్ కలెక్టర్‌గా వినూత్న

కలెక్టరేట్లో బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-అనంతపురం

బాధ్యతలు స్వీకరిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న

అనంతపురం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా ఐఎఎస్ అధికారి బొల్లిపల్లి వినూత్న నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆమె అసిసెంట్ కలెక్టర్ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ డా॥వినోద్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. 2023 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన వినూత్న అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్ బాధ్యతలు తీసుకున్నారు.

బాలకృష్ణ సంపద రెండింతలు పెరుగుదల

స్థిరాస్తి రూ.103 కోట్లు, చరాస్తి రూ.81 కోట్లు ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న బాలయ్య

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ సంపద ఈ ఐదేళ్లలో రెండింతలు పెరిగింది. ఆయన 2019 సార్వత్రిక ఎన్నికల్లో హిందూపురం అసెంబ్లీకి ఆయన పోటీ చేసే సమయంలో అఫిడవిట్ దాఖలు చేశారు. తాజాగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లోనూ ఆయనే అభ్యర్థిగా ఉన్నారు. ఇప్పుడు దాఖలు చేసిన అఫిడవిట్‌లో చూసినప్పుడు ఆయన సంపద రెండింతలు పెరిగింది. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఆయన పేరుమీద చరాస్తుల విలువ రూ.46.79 కోట్లు ఉండగా స్థిరాస్తి విలువ రూ.50.06 కోట్లు ఉండేది. ఇప్పుడు తాజాగా చూసినప్పుడు చరాస్తి విలువ రూ.81.63 కోట్లు కాగా, స్థిరాస్తి విలువ రూ.103.35 కోట్లుకు పెరిగింది. ఇక ఆయన భార్య వసుంధర పేరుమీదున్న ఆస్తులు కూడా అదే రకంగా పెరగడం గమనార్హం. వసుంధర పేరు మీదు 2019లో చరాస్తి విలువ రూ.50.42 కోట్లు కాగా ప్రస్తుతం రూ.140.38 కోట్లకు పెరిగింది. ఇక స్థిరాస్తి రూ.30.91 కోట్ల నుంచి రూ.38.90 కోట్లకు పెరిగింది. కుమారుడు మోక్షజ్ఞ చరాస్తి విలువ రూ.8.63 కోట్ల నుంచి రూ.16.43 కోట్లు పెరిగింది. స్థిరాస్థి రూ.5.38 కోట్లు నుంచి రూ.11.18 కోట్లకు పెరిగింది.

28 నామినేషన్లు దాఖలు

సత్యసాయిలో 15.. అనంతపురంలో 13

ప్రజాశక్తి-అనంతపురం

సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల రెండో రోజు నామమాత్రంగానే నామినేషన్లు దాఖలయ్యాయి. సత్యసాయి జిల్లాలో 15 నామినేషన్లు దాఖలవగా, అనంతపురం జిల్లాలో 13 నామినేషన్లు దాఖలయ్యాయి. అనంతపురం జిల్లాలో అనంతపురం అర్బన్ ఒకటి, గుంతకల్లు నియోజకవర్గంలో ఒకటి, కళ్యాణదుర్గంలో రెండు, రాయదుర్గం ఒకటి, రాప్తాడు మూడు నామినేషన్లు దాఖలవగా, శింగనమల రెండు, తాడిపత్రి రెండు , ఉరవకొండ ఒకటి నామినేషన్లు దాఖలయ్యాయి. ఇక సత్యసాయి జిల్లాలో మడకశిర ఒకటి, హిందూపురం రెండు, పెనుకొండ రెండు, పుట్టపర్తి నాలుగు, ధర్మవరం ఒకటి, కదిరి మూడు నామినేషన్లు దాఖలయ్యాయి.

శింగనమల, గుంతకల్లులో

గెలిచినోళ్లదే సర్కారు..!

అటు ఇటు

ప్రచారం.. నామినేషన్ల పర్వం..!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

నామినేషన్ల ఘట్టం జోరందుకుంది. గత రెండు రోజులుగా ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. ప్రధాన పార్టీల నేతలు ఇప్పటికే ఓ సెట్టు నామినేషన్లను దాఖలు చేశారు. ముహూర్తాలు చూసుకుని మరో రెండు రోజుల్లో అభిమానులు, పార్టీ మద్దతుదారుల కోలాహలం నడుమ అభ్యర్థులు అట్టహాసంగా నామినేషన్లు దాఖలు చేయనున్నారు. ఇందుకు సంబంధించి ప్రధాన పార్టీల అభ్యర్థులు అందరూ నామినేషన్ల తేదీలను ఖరారు చేసుకుని అందుకు తగ్గ ఏర్పాట్లలో నిమగ్నం అయ్యారు. ఈ నెల 21, 22, 23వ తేదీల్లో ఎక్కువ మంది అభ్యర్థులు నామినేషన్లు వేయనున్నారు. జిల్లాలో టిడిపి, వైసిపిలతోపాటు, కాంగ్రెస్, ఇతర స్వతంత్ర అభ్యర్థులు పలువురు ఇప్పటికే నామినేషన్లు వేశారు. ప్రధాన పార్టీల మధ్య పోటీ తీవ్రంగా ఉన్న నేపథ్యంలో నామినేషన్ల రోజున తమ బలాన్ని చూపించేలా అభ్యర్థులు పెద్ద ఎత్తున జనసమీకరణకు సిద్ధం అవుతున్నారు.

ఈ సారి ఎన్నికల్లో గెలుపు అంతసులువు కాదని భావిస్తున్న నాయ కులు అందుకు తగ్గట్టు గానే వ్యూహ రచనలు చేస్తు న్నారు. నామినేషన్ల కార్యక్రమన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు

మిగతా 3లో

- రాజకీయ పార్టీల నేతలు బిజీబిజీ
- ప్రచారాలు నిర్వహిస్తూనే నామినేషన్లకు ఏర్పాట్లు
- ఓటర్లను కలిసేందుకు అభ్యర్థుల అధిక ప్రాధాన్యత

పెనుకొండ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సవితమ్మ

పెనుకొండ నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న సవితమ్మ

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

అనంతపురం : అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అసిస్టెంట్ జిల్లా ఫైర్ ఆఫీసర్ కెపి.లింగమయ్య సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం నగరంలోని హృదయ చిల్డ్రన్ ఆసుపత్రి, ప్రియా ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే ఎలా నివారించాలనే విషయాలపై ఫైర్ సిబ్బంది అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా అగ్ని ప్రమాదాల్లో వాడే లైఫ్ బాయ్, లైఫ్ జాకెట్, రోప్స్, పాతాళభైరవి వంటి వాటిపై ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఒ హేమలత్త, హృదయ ఆసుపత్రి యాజమాన్యం శ్రీనివాసులు, ప్రియ ఆసుపత్రి యాజమాన్యం రామస్వామినాయక్, ఫైర్ సిబ్బంది వెంకరామయ్య, ఈరేష్‌గౌడ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసనాయుడు, బాల వెంకటయ్య, నరేష్, హర్షవర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పలువురు టిడిపిలో చేరిక

పామిడి : మండలంలోని కట్టకిందపల్లి గ్రామానికి చెందిన 35 కుటుంబాలు శుక్రవారం గుంతకల్లులో టిడిపిలో చేరాయి. గుంతకల్లులోని సాయికృష్ణ ఆసుపత్రిలో కట్టకిందపల్లి గ్రామానికి చెందిన సుంకిరెడ్డి, సూరి, సుధాకర్, నాగేశ్వర్‌రావుతోపాటు 35 కుటుంబాలు వైసిపి తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ తనయుడు ఈశ్వర్ వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అనంతపురం పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు హిమబిందు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

'బుగ్గన'ను కలిసిన నాయకులు

గుత్తి : పట్టణంలోని తాడిపత్రి రోడ్డులో ఉన్న స్పందన ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని మండలానికి చెందిన పలవురు నాయకులు కలిశారు. ముందుగా మాజీ ఎంపిపి, డోన్ వైసీపీ ఎన్నికల పరిశీలకులు కోనా మురళీధర్ రెడ్డి, వైసీపీ జిల్లా నాయకులు క్రషర్ మధుసూదన్ రెడ్డి, తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఫంక్షన్ హాల్ వద్ద గుంతకల్లు నియోజకవర్గ రాజకీయాల గురించి చర్చించారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ఎలా సాగుతోందని స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు సివి.రంగారెడ్డి, నాయకులు కోనా నిశాంత్‌రెడ్డి, అర్జున్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

బెలుగుప్ప : త్వరలో జరిగే సాధారణ ఎన్నికల్లో భాగంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు తప్పనిసరిగా కల్పించాలని ఎంపిడిఒ సుబ్బరాజు సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని సెక్టార్ 25కు సంబంధించి వెంకటాద్రిపల్లి, కోనాపురం, శీర్పి, గంగవరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు జగదీష్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

లీగల్ మెట్రాలజీ అధికారుల తనిఖీలు

అనంతపురం : నగరంలోని రామ్‌నగర్‌లో ఉన్న పలు దుకాణాల్లో లీగల్ మెట్రోలజీ అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ మెట్రోలజీ అధికారులు మాట్లాడుతూ తమ శాఖ ముద్రణ లేకుండా ఎలాంటి తూకాలు వేసి అమ్మకాలు జరిపిన చట్టరీత్యా నేరమన్నారు. అలాగే తూకాలో మోసాలకు పాల్పడి ప్రజలను మోసం చేస్తే రూ.25 వేల వరకూ జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో లీగల్ మెట్రాలజీ ఇన్స్‌పెక్టర్ గౌస్, సిబ్బంది రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

గుత్తి : కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జి.ఎర్రగుడి గ్రామానికి చెందిన ఓ వివాహిత శుక్రవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన మహేష్, భార్య మహాలక్ష్మి గొడవపడ్డారు. దీంతో మనస్థాపానికి గురైన మహాలక్ష్మి ఇంట్లోకి వెళ్లి కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుంది. మంటలతో ఆమె ఆర్తనాదాలు చేస్తుండగా భర్త లోపలికి వెళ్లి రక్షించబోయాడు. అయితే అతని కూడా మంటలు అంటుకుని గాయపడ్డాడు. గాయపడ్డ ఇద్దరినీ చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడ్డ మహాలక్ష్మిని వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

ముందస్తు అడ్మిషన్లపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యప్రకాష్

శింగనమల : ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న మండల పరిధిలోని సలకంచెరువు సమీపంలో ఉన్న గ్లోబల్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం సలకంచెరువులోని ప్రభుత్వ పాఠశాల వద్ద గ్లోబల్ పాఠశాల యాజమాన్యం అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు చేయిస్తుండగా ఎస్ఎఫ్ఐ నాయకులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా గ్లోబల్ పాఠశాల యాజమాన్యానికి సహకరిస్తున్నారన్నారు. ముందస్తు అడ్మిషన్లు చేయకూడదని ఉన్నత విద్యాశాఖ అధికారులు స్పష్టంగా చెబుతున్నా మండల విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు. అంతేగాకుండా గ్లోబల్ పాఠశాలలో మౌలిక వసతులు లేకపోయినా ఉన్నాయంటూ తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్లు చేయిస్తున్నారన్నారు. వెంటనే జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న గ్లోబల్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

ఓటర్లను అభ్యర్థిస్తున్న వైసిపి నాయకులు

గుత్తి : మున్సిపాలిటీ పరిధిలో వైసిపి నాయకులు శుక్రవారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా 24వ వార్డులో నాయకులు ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. వైసిపి ప్రభుత్వంతోనే అన్నివర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డి, ఎంపీగా శంకరనారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు బి.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు బళ్లారి రాజ్‌కుమార్‌రెడ్డి, 24వ వార్డు వైసీపీ ఇన్‌ఛార్జి బి.రమేష్‌రెడ్డి, నాయకులు డి.షఫీ, జి.మస్తాన్, హరి, తదితరులు పాల్గొన్నారు.

మార్నింగ్ వాకర్లతో టిడిపి నాయకులు

అలాగే మున్సిపాలిటీ పరిధిలో ఉన్న క్రీడా మైదానాల్లో టిడిపి నాయకులు శుక్రవారం ఉదయాన్నే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గుత్తి ఆర్ఎస్ లోని రైల్వే ఇనిస్టిట్యూట్ వద్ద ఉన్న క్రీడా మైదానంలో ఉదయం వాకింగ్ వచ్చిన వారిని టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ సోదరుడు, ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ, తదితరులు కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాం, ఎంపీగా అంబికా లక్ష్మీనారాయణను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎంకె.చౌదరి, పిల్లేల్లి కృష్ణయ్య, బోర్‌వెల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న కేశవ్ తనయుడు విక్రమ్‌సింహా

ఉరవకొండ : విడపనకల్లు మండలం గడేకల్లు గ్రామంలో టిడిపి నాయకులు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ తనయుడు విక్రమ్‌సింహా హాజరై ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పయ్యావుల కేశవ్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

'సీమకు' 95వేల క్యూసెక్కుల శ్రీశైలంజలాలు

వైసిపి ఐటీ జిల్లా అధ్యక్షులు వై.రాజశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

మాట్లాడుతున్న వై.రాజశేఖర్‌రెడ్డి

రాయలసీమ జిల్లాలకు శ్రీశైలం నుంచి 95 వేల క్యూసెక్కుల జలాలు నిరంతరం పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు వైసిపి ఐటీ విభాగం జిల్లా అధ్యక్షులు వై.రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉరవకొండలో వైసిపి ఐటీ వింగ్ ఆధ్వర్యంలో రైతులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం జలాశయం నుంచి రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 95వేల క్యూసెక్కుల నీటిని తీసుకునేలా ప్రాజెక్టు పూర్తి చేసి ట్రయల్ రన్ కూడా వేశామన్నారు. కుప్పం వరకు హంద్రీనీవా కాలువ కూడా పూర్తి చేసి ఈసంవత్సరం నీళ్లు కూడా వదిలారన్నారు. అలానే రాయలసీమలో ఉన్న అన్ని ప్రాజెక్టులు, చెరువులను అభివృద్ధి చేసి నీళ్లు అందిస్తారన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని అన్ని చెరువులకూ హంద్రీనీవా కాలువకు అనుసంధానం చేసి రైతులకు నీరు అందిస్తారన్నారు. సిఎం జగన్ ఉరవకొండ పర్యటనలో చెరువుల అనుసంధానానికి రూ.85 కోట్ల నిధులు విడుదల చేశారన్నారు. మార్చి వరకూ హంద్రీనీవా కాలువలో చరిత్రలోనే మొదటిసారి నీరు ప్రవహించిందన్నారు. కావున ఆయా విషయాలను రైతులందరూ గమనించి వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఐటి వింగ్ నాయకులు సత్యంరెడ్డి, వాల్మీకి రాంబాబు, విష్ణు, రైతులు సుంకన్న, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

మెస్ బిల్లులతో సంబంధం లేకుండా

'లా' పరీక్షకు అనుమతించాలి

ప్రజాశక్తి-అనంతపురం

ఎస్‌కెయు విసికి ఎస్ఎఫ్ఐ నేతల వినతి

విసికి వినతిపత్రం సమర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

శ్రీకృష్ణదేవరాయ యూని వర్సిటీలో హాస్టల్ మెస్ బిల్లుల బకాయిలతో సంబంధం లేకుండా లా పరీక్షకు అనుమతించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తరిమెల గిరి, వర్శిటీ కార్యదర్శి వంశీ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విసి హుస్సేన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌కెయు పరిధిలోని లా విభాగంలో 3వ సెమిస్టర్ మొదటి సెమిస్టర్ పరీక్షలు త్వరలోనే ప్రారంభం కానున్నాయన్నారు. ఇందుకు సంబంధించి పరీక్ష ఫీజులు కట్టించుకోవడానికి కూడా సర్క్యులర్ జారీ చేశారన్నారు. అయితే విద్యార్థులు పరీక్ష ఫీజులు కట్టి విభాగంలో అందజేయాలని వెళ్తే మెస్ బిల్లులు పూర్తిగా కట్టినట్లు నో డ్యూ సర్టిఫికెట్లు తేవాలని చెప్పడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకూ వసతిదీవెన, విద్యాదీవెన డబ్బులను విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ కాలేదన్నారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీ అధికారులు బకాయిలు చెల్లించాలని ఒత్తిడి తేవడం సబబు కాదన్నారు. ప్రస్తుత విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా పరీక్షలు నిర్వహించాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థులను కలుపుకుని పెద్దఎత్తున నిరసనలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రానాయక్, భరత్, సిరాజ్, మోహన్, రవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలే వైసిపికి క్యాంపెయినర్లు

ఎం.వీరాంజనేయులు

ప్రజాశక్తి-పుట్లూరు

ప్రచారంలో పాల్గొన్న వైసిపి శ్రేణులు

వైసిపికి ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు అని ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు అన్నారు. శుక్రవారం యల్లనూరు మండలంలోని కల్లూరు, దుగ్గుపల్లి, వెంకటంపల్లి, వెన్నపూసపల్లి, పాతపల్లి, జంగంపల్లి గ్రామాలో 'మన ఊరికి మన వీరా' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిఇప ప్రజా విశ్వాసం కోల్పోయిందన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి విజయం తథ్యమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా చేసుకుని సిఎం జగన్ జనరంజక పాలన సాగిస్తున్నారన్నారు. ప్రతి ఇంటికీ ఏదో ఒక రూపంలో ప్రభుత్వ పథకాలను నేరుగా అందించిన ఘనత వైసిపికే దక్కుతుందన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా అవినీతి రహితంగా ప్రభుత్వ పథకాలను అందించామన్నారు. జగనన్న నేతృత్వంలో పారదర్శక పాలనను చూసి చంద్రబాబు ఓర్వలేక కూటములు కట్టుకుని వస్తున్నారన్నారు. ఎన్ని కూటములతో వచ్చినా ప్రజల అండ ఉన్నంత వరకూ జగనన్నని ఏమీ చేయలేరన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

72 మంది వాలంటీర్లు రాజీనామా : ఎంపిడిఒ

ప్రజాశక్తి-నార్పల

మండలవ్యాప్తంగా 72 మంది వాలంటీర్లు రాజీనామాలు సమర్పించినట్లు ఎంపిడిఒ రాముడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నార్పల మూడవ సచివాలయం పరిధిలో 16, నార్పల 1 పరిధిలో 11, 2వ సచివాలయంలో ఆరుగురు, 4వ సచివాలయం పరిధిలో 9, సిద్ధరాచర్లలో నలుగురు, కేశేపల్లిలో 1, నాయనపల్లిలో 9, గంగనపల్లిలో ఆరుగురు, బండ్లపల్లిలో ముగ్గురు, దుగ్గుమర్రిలో ఏడుగురు వాలంటీర్ల రాజీనామాలను ఆమోదించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ రాజీనామా చేసిన వాలంటీర్లు ఖచ్చితంగా ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు, సిమ్ కార్డులు, ఫింగర్ ప్రింట్స్ స్కానర్లు, సర్వే పుస్తకాలను సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు అందజేసి మీ రాజీనామాలను ఆమోదించుకోవాలని కోరారు. అలాకాకుండా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పామిడి : మండలవ్యాప్తంగా 8మంది వాలంటీర్లు శుక్రవారం రాజీనామాలు చేశారు. ఈమేరకు స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ శ్రీనివాసరావుకు మూకుమ్మడిగా రాజీనామాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ పామిడి పంచాయతీ పరిధిలో ఆయా సచివాలయాలకు చెందిన 8మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేయగా ఆమోదించినట్లు తెలిపారు.

నార్పల ముతవల్లిగా డిపో శంషుద్దీన్ కొనసాగింపు

నార్పల : నార్పల ముతువల్లిగా డిపో శంషుద్దీన్‌ను మరో ఏడాది వరకూ కొనసాగించేందుకు ముస్లిం మతపెద్దల ఆధ్వర్యంలో నిర్ణయించారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రార్థనల అనంతరం మతపెద్దలు చర్చించి శంషుద్దీన్‌ను కొనసాగిచేందుకు ఒప్పుకున్నారు. ఈయన తమ నిర్ణయానికి కట్టుబడి వచ్చే ఏడాది రంజాన్ మాసం ముగింపు వరకూ కొనసాగుతారని మత పెద్దలు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని నాలుగు మసీదుల ఆదాయ, వ్యయాలను మదింపు చేశారు. తర్వాత మసీదుల ఇమాములు, మజీవుల్లాల జీతభత్యాలు, తదితర వాటిపై చర్చించారు. కాగా ముత్తువల్లి డిపో శంషుద్దీన్‌ను పలువురు మండల వాసులు అభినందించారు.

అట్టహాసంగా బాలకృష్ణ నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-హిందూపురం

టిడిపి హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా నందమూరి బాలకృష్ణ తన సతీమణి వసుంధర దేవితో కలసి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. టిడిపి నాయకులు ఆర్ ఎం ఎస్ షఫీవుల్లా, రమేష్ కుమార్, పరిమళలు ప్రతిపాదించారు. నామినేషన్ వేయడానికి ముందు బాలకృష్ణ తన సతీమణి వసుంధర తో కలిసి పట్టణంలోని సుగురు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నేరుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్దకు చేరుకుని నాయకులతో కలసి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం బాలయ్యను అభిమానులు బుజంపై ఎత్తుకుని జై బాలయ్య అంటూ నినాదాలు చేశారు.

కూటమిని తట్టుకునే శక్తి ఎవరికీ లేదు : బాలయ్య

కూటమిని తట్టుకునే శక్తి ఎవరికీ లేదని హిందూపురం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ అన్నారు. హిందూపురాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశామో ప్రజలు చూస్తూనే ఉన్నారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ హిందూపురం అభివృద్ధి కోసం పని చేస్తున్నామని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రం 30 సంవత్సరాలు వెనుకబడిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రావు, డాక్టర్ సురేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మేన్ అనీల్ కుమార్, జనసేన ఆకుల ఉమేష్, బిజెపి ఆదర్శ్ కుమార్ తో పాటు పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

నామినేషన్ సందర్భంగా హిందూపురంలో నిర్వహించిన రోడ్‌షోలో ప్రజలకు విజయసంకేతం చూపుతున్న బాలకృష్ణ

THE COURT OF THE SENIOR CIVIL JUDGE: GOOTY
E.P.No.08/2022 O.S.No.152/2016

Between:
K. Narayana Swamy **...Decree Holder**
And
Kagithala shekum bee **...Judgement Debtor**
JUDGEMT DEBTOR

Kagithala Shekun Bee, W/o Mohammad Ismail, Muslim, major, aged about 48years, resident of Kallur R.S of Garladinna mandal,Anantapur district.

where as the Decree holder has instituted a petition against you, to execute registered sale deed in favor of him in respect of E.P schedule property as per the decree and if you failed to do so to execute the same through the process of law by this Hon'ble court in favor him and put him in possession of the same. You are here by noticed U/O 21 Rule 34 C.P.C to appear in this court in person or pleader duly instructed and able to answer all material question relating to the execution petition on 08/05/2024 at 10:30 A.M in the fore noon and that in default of your appearance on the fore said day, the above execution petition will be heard and determined in your absence.

N.Md. Ismail,M.A.B.L.,
Advocate for Decree holder, Gooty.

In the court of the IV th Addl.District Judge:Ananthapuramu
O.S.No: 06/2020

Between:
Ummadi MadhuSudhan Reddy **...Plaintiff**
And
Ummadi Venkata Reddy and Others **...Defendants**

Notice to Defendant No:2

D2: Kurnool Krishna Kumar S/o K.Chalapathi R/of D.No 1-3-29 Shanti Nagar, Anantapuramu.

పై నెంబరు కేసులో 2వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 29/04/2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
N.R.K.MOHAN,
Advocate, Anantapuramu, Cell:9440787100

In The Court Of The Senior Civil Judge Gooty
O.S No.07/2023

Between:
K. Krishna Mohan Reddy **...Plaintiff**
And
K.Mallikarjuna Reddy and others **...Defendents**

Notice to Defendent No: 2,7,8,9 and 18

D2: K.Vijaya Bhaskar Reddy S/o Obula Reddy
D7: K.Vijayalakshmi W/o Vijaya Bhaskar Reddy
D8: K.Siresha W/o Mallikarjuna Reddy
D9: K.Sasivardhan Reddy S/o Mallkarjuna Reddy
D18: Varikuti Raju S/o Ganga Raju All are R/at Gaddamvaripalli, Mallagundla village, Yellanur Mandal, Anantapur Dist.

పై నెంబరు కేసులో ప్రతివాదులయిన మీ హాజరు నిమిత్తం 29/04/2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
T. ధనుంజయ, అడ్వకేటు, గుత్తి
Cell: 9885896307

In The Court Of The Senior Civil Judge Gooty
I.P.No.27/2022

Between:
Golla Yerri Swamy **...Petitioner**
And
Y.Samba Siva Reddy and others **...Respondents**

Notice to Respondent No: 3,6,23,27 and 41

R3: Y. Samba Siva Reddy S/o Y. Adinarayana Reddy Business, R/of Peddavaduguru(v) and Mandal.
R6: Harijana Thirupalu S/o Chinna Pakkirappa, R/of Bheemunipalli village. Peddavaduguru(v) and Mandal.
R23: Kummara Obulamma W/o Laleppa, Bheemunipalli Village, chithrachedu Post, Peddavadaguru(M).
R27: Padmavathi W/o B.Sudhakar R/of Bheemunipalli(v), Chitrachedu Post, Peddavadaguru(M).
R41: Pulikanti Ramesh Reddy S/o Siva Reddy, R/of Peddavadaguru village & Mandal.

పై నెంబరు కేసులో రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తం 30/04/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
T. ధనుంజయ, అడ్వకేటు, గుత్తి
Cell: 9885896307

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE ANANTHAPURAMU
G.W.O.P.No.19/2024

(In The Matter Of Permission To Sell The Peoperty Of Minors By Name Madineni Neha, aged about 16 years, who is under the custody and care of the mother guardian Madinene Vijaya Lakshmi, W/o Late Madineni Viswanatha Naidu)

Between:
1. Madinene Vijaya Lakshmi, W/o Late M.Viswanatha Naidu, 2.Madineni Koushik S/o Late M. Viswanatha Naidu student , Both are R/of D.No. 12-4-519-2A, Obuladeva Nagar, Ward No: 12 Ananthapuramu Town Now r/of D.No. 8/25, Jangampalli Village, Yellanur Mandal. **...petitioners**
And
Nil **...Respondents**

ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా పై కేసులో మైనరు అయిన మాదినేని నేహకు సంబందించిన క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తులలో 1/3వ భాగం అమ్ముటకు పై కోర్టులో అర్జీ దారులు అర్జీదాఖలు చేసియున్నారు. సదరి కేసు 01-05-2024 వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు ఎవరికైన ఎటువంటి అక్షేపణలున్నచో స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు అర్జీదారులు పరంగా తీర్మానింతురని తెల్పడమైనది.

షెడ్యూలు

Property Sainated within the Upparapalli Revenue Village, within the S.R.D and R.D Of Anantapuramu.

Item No:1 : Babu: Govt.Dry,Sy.No : 233/4, A.C 38.53 Paiki A.C 28.00 paiki AC 14:00 Paiki A.C : 0.03, H.S.No : 0.012, Plot No: 101, Bounded By : East : Plot No : 100, West: Plot No : 102, South : Road, North: Plot No :10 Measurements : East-west : 30 feet or 9.14 mtrs, North-South : 44 feet or 13.41 mtrs.

Item No 2: Babu: Govt.Dry,Sy.No : 233/4, A.C 38.53 Paiki A.C 28.00 paiki AC 14:00 paiki A.C : 0.03, H.S.No : 0.012, Plot No: 100, Bounded By : East : Road, West: Plot No : 101, South : Road, North: Plot No :11 Measurements : East-west : 30 feet or 9.14 mtrs, North-South : 44 feet or 13.41 mtrs.

Item No.3 : Babu: Govt.Dry,Sy.No : 233/4, A.C 38.53 Paiki A.C 28.00 paiki AC 14:00 paiki A.C : 0.03, H.S.No : 0.012, Plot No: 41, **Bounded By :** East : 30 Ft Road, West:Plot No: 40, South : Plot No.70, North: 30 Ft Road Measurements : East-west : 30 feet or 9.15 mtrs, North-South : 44 feet or 13.42 mtrs.

(By order of the court)
V.J. Ravi kumar, S. Shiva Sekhar
Advocates, Anantapuramu
Cell: 9440448591

In The Court Of The Senior Civil Judge Gooty
I.A.No.61/2023 in O.S No.07/2023

Between:
K. Krishna Mohan Reddy **...petitioner/Plaintiff**
And
Mallikarjuna Reddy and others **...Respondents/Defendents**

Notice to Respondent No: 2,7,8,9 and 18

R2: K.Vijaya Bhaskar Reddy S/o Obula Reddy
R7: K.Vijayalakshmi W/o Vijaya Bhaskar Reddy
R8: K.Siresha W/o Mallikarjuna Reddy
R9: K. Sasivardhan Reddy S/o Mallkarjuna Reddy
R18: Varikuti Raju S/o Ganga Raju All are R/at Gaddamvaripalli, Mallagundla village, Yellanur Mandal, Anantapur Dist.

పై నెంబరు కేసులో ప్రతివాదులయిన మీ హాజరు నిమిత్తం 29/04/2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
T. ధనుంజయ, అడ్వకేటు, గుత్తి
Cell: 9885896307

టీడీపీతోనే మైనార్టీల అభివృద్ధి : ఇక్బాల్, కందికుంట

ప్రజాశక్తి-కదిరి టౌన్

టిడిపితోనే మైనార్టీల అభివద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి నాయకులు మహమ్మద్ ఇక్బాల్ స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని షాలిమార్ ఫంక్షన్ హాల్లో మైనార్టీలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఇక్బాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వైసిపి మైనార్టీల హక్కులను తొక్కిందన్నారు. కేంద్రం తీసుకొచ్చిన ఎన్ఆర్‌సి, సిఎఎ చట్టాలకు పార్లమెంటులో మద్దతు ప్రకటించిందన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసమే టిడిపి ఎన్డీఎతో పొత్తు పెట్టుకుందన్నారు. 2014లో బిజెపి తరపున బళ్లారి ఎంపీగా గెలుపొందిన శాంతమ్మను వైసిపి ప్రస్తుతం హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీలో నిలిపారన్నారు. దీనిని బట్టి బిజెపితో ఎవరు లోపాయికారి ఒప్పందం చేసుకున్నారో ముస్లిములు గుర్తించాలన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే మైనార్టీల కోసం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలియజేశారు. ముస్లిములు వైసీపీ చేసే విష ప్రచారాలను నమ్మకుండా వచ్చే ఎన్నికల్లో కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంటకప్రసాద్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు ఫయాజ్ అలీ ఖాన్, ఆల్ఫా ముస్తఫా, సావిత్రమ్మ, దిల్షాద్ బహుద్దిన్, మాజీ కౌన్సిలర్ ఖాదర్‌బాషా, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కందికుంట వెంకటప్రసాద్

మొదటి పేజి తరువాయి

రాయలసీమకు అన్యాయం

పూర్తి చేయలేదని విమర్శించారు. వైసిపి పాలనంతా వినాశనమేనని విమర్శించారు. పరిశ్రమల ఏర్పాటు జరగలేదని పేర్కొన్నారు. తాము అధికారంలో ఉండగా కియా పరిశ్రమ తీసుకొచ్చామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మరిన్ని పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీనిచ్చారు. బిసిల్లో నిరుపేదలకు 50 సంవత్సరాలు నిండితే పింఛను ఇస్తామన్నారు. మైనార్టీలకు, బిసిలకు అధికా ప్రాధాన్యతను టిడిపియే కల్పించిందన్నారు. ఈ ఎన్నికల్లో వైసిపి బిసిలకు ఎంతమందికి టిక్కెట్లు ఇచ్చిందో చెప్పాలన్నారు. రాయదుర్గం నియోజకవర్గం కనేకల్ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి టిడిపి ప్రజాగళం బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్రాభివృద్ధి కోసమే ఎన్డీఏతో జతకట్టిందన్నారు.టిడిపి ముస్లిములకు వ్యతిరేకం అంటూ వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను ముస్లిములు నమ్మొద్దని కోరారు. ముస్లింలకు నష్టదాయకం అయిన సీఏఏ బిల్లుకు మద్దతిచ్చింది ఈ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా, మసీదుల అభివృద్ధికి నిధులు, మైనార్టీ కార్పొరేషన్ల బలోపేతం చేసే చర్యలు టిడిపి పాలనలోనే జరిగాయన్నారు. సామాన్య ప్రజలపై ఎక్కడలేని భారాలను వైసిపి ఈ ఐదేళ్లలో వేసిందని విమర్శించారు. విద్యుత్, మద్యం ఇలా అన్నింటిపైనా భారాలు వేసిందన్నారు. ఇచ్చింది తక్కువగా తీసుకున్నది ఎక్కువని ఉదాహరణలతో వివరించారు. ఇసుక మాఫీయాను తయారు చేసి సామాన్యుడికి దొరక్కుండా చేసారని తెలిపారు. టిడిపి హయంలో రాయదుర్గం నియోజకవర్గంలో చేపట్టిన అనేక అభివృద్ధి పనులు మధ్యలోనే ఆగిపోయాయన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మొట్టమొదటి సంతకం మెగా డీఎస్సీపై చేస్తామని హామీనిచ్చారు. సంపద, ఆదాయం, అభివద్ధి సష్టించి సంక్షేమ పథకాలను కొనసాగిస్తామన్నారు.రాష్ట్ర అభివృద్ధిని వచ్చే ఎన్నికల్లో రాయదుర్గ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంబిక లక్ష్మీనారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.

.కణేకల్లుకు డిగ్రీ కళాశాల మంజూరు చేస్తాం

కనేకల్ మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు హెచ్ఎల్‌సి కాలువ మరమ్మతులు పూర్తి చేసి రైతులకు సంపూర్ణంగా సాగునీరు అందిస్తామన్నారు. రాయదుర్గం ప్రాంతంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని చంద్రబాబు పనరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు, రాయదుర్గం టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు, అనంతపురం పార్లమెంటు అభ్యర్థి అంబికా లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

అటు ప్రచారం.. ఇటు నామినేషన్ల పర్వం..!

చేసుకుంటూనే రోజువారి ప్రచారాలను నిర్వహిస్తున్నారు. నామినేషన్ పత్రాలు, వాటిని పూర్తి చేయడం తదితర పనులను అభ్యర్థులు వారి ముఖ్య అనుయాయులకు అప్పగించారు. వారు ఆ పనుల్లో ఉండగా అభ్యర్థులు ప్రచార పర్వంలో నిమగ్నం అయ్యారు. నామినేషన్ల పేరుతో సమయాన్ని వృథా చేసుకోవడం ఎందుకంటూ ప్రచారాలకు తొలి ప్రాధాన్యతను ఇస్తున్నారు. టిడిపి, వైసిపి, కాంగ్రెస్ అధిష్టానాలు ఇప్పటికే అన్ని స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించేశారు. అభ్యర్థుల ప్రకటన ముందే జరిగిపోవడంతో నామినేషన్ల ప్రక్రియకు ఆటంకం లేకుండా ముందుకు సాగుతోంది. ఇప్పటికే టిడిపి తరుపున హిందూపురం నుంచి నందమూరి బాలకృష్ణ, పుట్టపర్తి టిడిపి అభ్యర్థిగా పల్లె సింధూర, మడకశిర నుంచి సునీల్‌కుమార్, పెనుకొండ సవితమ్మ, అనంతపురం నుంచి దగ్గుపాటి ప్రసాద్, ఉరవకొండ పయ్యావుల కేశవ్, శింగనమల బండారు శ్రావణిశ్రీ, ఇక వైసిపి నుంచి ధర్మవరం కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, తాడిపత్రి కేతిరెడ్డి పెద్దారెడ్డి, పెనుకొండ ఉషశ్రీచరణ్, కదిరి మగ్బుల్, హిందూపురం ఎంపీ స్థానానికి శాంతమ్మలు ఒక సెట్టు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

ప్రచారాల జోరు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 నియోజకవర్గాల్లో ఎన్నికల పోటీ నువ్వానేనా అన్నట్టు సాగుతోంది. ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థులు కాలికి బలపంకట్టుకుని విస్తృత ప్రచారాలు చేస్తున్నారు. ప్రతి ఒక్క ఓటరును కలిసి స్వయంగా ఓటు అభ్యర్థిస్తున్నారు. నామినేషన్ కార్యక్రమాలను ఓ వైపు చూసుకుంటనే మరో వైపు ప్రచారాలు నిర్వహిస్తున్నారు. అభ్యర్థితో పాటు కుటుంబ సభ్యులు మొత్తం ప్రతి రోజూ ప్రచారం చేస్తున్నారు. నియోజవకర్గం పరిధిలోని అన్ని మండలాల్లో అభ్యర్థి లేదా అభ్యర్థి తరుపు బంధువు ప్రచారంలో ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. వారు లేని ప్రాంతంలో ఆగ్రామ, వార్డు ముఖ్య నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. గతంలో సభలు, రోడ్‌షోల్ ద్వారా జనసమీకరణ చేసి ఓట్లు అభ్యర్థించే వారు. ప్రస్తుత ఎన్నికల్లో వాటితో పాటు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు. అభ్యర్థి లేదా అయన తరుపు బంధువు స్వయంగా ఓటరును కలిసి ఈ సారి తమకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. స్వయంగా ఓటరును కలిసి ఓటు అభ్యర్థించడం ద్వారా ఉపయోగం ఉంటుందనే భావన అభ్యర్థుల్లో వ్యక్తం అవుతోంది. ప్రచారం ముగిసే లోగా ప్రతి ఓటరును స్వయంగా కలిసేలా అభ్యర్థులు పర్యటనలు చేస్తూ ముందుకు సాగుతున్నారు.

రాజీనామా లేఖలను చూపుతున్న వాలంటీర్లు

వంద మంది వాలంటీర్లు రాజీనామా

నార్పల : మండల కేంద్రం నార్పలతో పాటు మండలంలోని పలు గ్రామపంచాయతీలకు చెందిన గ్రామ వాలంటీర్లు సుమారు 100 మంది మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ రాముడుకు రాజీనామా లేఖలను అందజేవారు. వారు మాట్లాడు తూ వాలంటీర్లపై ఎక్కడికక్కడ ఫిర్యాదులు చేస్తుండడంతో మనస్థాపం చెంది రాజీనామా చేస్తున్నామ న్నారు. ఎవరో ఒకరిద్దరు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే అందరినీ బాధ్యులను చేయడం తగదన్నారు. ఇక నుంచి తాము వైసిపి గెలుపు కోసం నిరంతంర గ్రామాల్లో ప్రచారంలో పాల్గొంటామని స్పష్టం చేశారు.

బిసివై పార్టీ అభ్యర్థిగా గౌని ప్రతాపరెడ్డి

రాయదుర్గం : భారత చైతన్య యువజన(బిసివై) పార్టీ రాయదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పట్టణానికి చెందిన న్యాయవాది, రైతు రక్షణ వేదిక కన్వీనర్ గౌని ప్రతాపరెడ్డిని ఖరారు చేసినట్లు ఆయన శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతు రక్షణ వేదిక ద్వారా ఈ ప్రాంత రైతాంగం సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తున్న తనను రైతు పక్షపాతి పార్టీ అయిన బిసివై పార్టీ అధినేత బోడే రామచంద్రయాదవ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేసిందన్నారు. ఈ ప్రాంత రైతుల అభివృద్ధి, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకెళ్తాన న్నారు. పట్టణంలో ప్రతిరోజూ తాగునీరు అందించేందుకు రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధి, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానని గౌని ప్రతాపరెడ్డి తెలిపారు.

డిగ్రీ కళాశాలలో సరస్వతి పూజ

రాయదుర్గం రూరల్ : స్థానిక కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు శు క్రవారం సరస్వతి పూజ నిర్వహించారు. ప్రిన్సిపల్ రఘు రామ్మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని జీవితం లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలని అధ్యాపకులు ఆశీర్వదించారు. అనంతరం కామర్స్ విభాగం లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

సొంత ఊర్లకు బయల్దేరిన విద్యార్థులు

విద్యార్థుల ఇంటి బాట

రొద్దం : పరీక్షలు పూర్తవడం, వేసవి సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు ఇంటి బాట పట్టారు. మండలంలోని మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాల విద్యార్థులు శు క్రవారం తట్టా బుట్టా సర్దుకుని మిత్రు లకు వీడ్కోలు చెప్పి విద్యార్థులు సొంత గ్రామాలకు తరలివెళ్లారు. హాస్టల్ విద్యార్థులు తమ గ్రామాలకు వెళ్లే పనిలో నిమగ్నమయ్యారు.

వైసిపిలో పలువురు చేరిక

రాయదుర్గం రూరల్ : మండలంలోని చదం గొల్లలదొడ్డి గ్రామానికి చెందిన 110 కుటుంబాలు శుక్రవారం వైసిపిలో చేరాయి. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి వైసిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గౌని ఉపేందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన వారికి కండువా వేస్తున్న మెట్టు గోవిందరెడ్డి

ఎన్నికలపై ఉద్యోగుల అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-పామిడి

ప్రభుత్వ ఉద్యోగులు శుక్రవారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం నుంచి సత్యసాయి పంపు హౌస్ వరకూ ఎన్నికల అవగాహన ర్యాలీ నిర్వహించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వంద శాతం పోలింగ్ నమోదయ్యేలా ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించేందుకు వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు ద్విచక్ర వాహనాల ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద ఎన్నికల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల చీఫ్ ఎలక్షన్ నోడల్ ఆఫీసర్ జివి.రాజ్‌కుమార్, సిఐ రాజశేఖర్‌రెడ్డి, ఎంపిడిఒ శ్రీనివాసరావు, ఇఒఆర్‌డి. శశికళ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ బాలకృష్ణ, పామిడి పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్ ఎన్నికల్లో ఓటు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. 'నా ఓటు–నా హక్కు', ఓటు విలువ తెలుసుకో–భవిష్యత్తును కాపాడుకో, ప్రజాస్వామ్యంలో ఓటే బలమైన ఆయుధం అని నినాదాలు చేశారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ నిజాయితీగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ర్యాలీలో అన్ని శాఖల కార్యాలయాల నుంచి వంద మందికి పైగా అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల అవగాహన ర్యాలీ చేపట్టిన ప్రభుత్వ ఉద్యోగులు

రాయదుర్గం అభివృద్ధి కోసం బీఎస్పీని గెలిపించండి

ఎమ్మెల్యే అభ్యర్థి చిందనూరు నాగరాజు

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గం నియోజకవర్గ అభివృద్ధికి వచ్చే ఎన్నికల్లో బీఎస్పీని గెలిపించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిందనూరు నాగరాజు ప్రజలను కోరారు. నామినేషన్ వేసిన అనంతరం శుక్రవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయదుర్గంలో దీర్ఘకాలంగా తాగునీటి సమస్య నెలకొందని, గతంలో ఎన్నికైన పాలకులు ఆ సమస్యను శాశ్వతంగా తీర్చలేకపోయారన్నారు. నియోజకవర్గంలో బీఎస్పీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతుందన్నారు. తనను గెలిపిస్తే నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో గళం వినిపిస్తానన్నారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షులు నాగభూషణం మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేలుగా ఎన్నికైన అభ్యర్థులకు ప్రస్తుతం ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. రాయదుర్గం ప్రజల సమస్యల పరిష్కారానికి వచ్చే ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థి చిందనూరు నాగరాజును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాయదుర్గం తాలూకా అధ్యక్షులు ఉలిగప్ప, మండల నాయకులు నాగరాజు, మల్లికార్జున, రాజు, సాకమ్మ, ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఓ కరుణకుమారికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చిందనూరు నాగరాజు

నామినేషన్ దాఖలు

రాయదుర్గం : అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం రాయదుర్గంలో ఒక నామినేషన్ దాఖలైంది. బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) నుంచి చిందనూరు నాగరాజు నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.కరుణకుమారి తెలిపారు. ఇప్పటివరకూ రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు నామినేషన్లు దాఖలైనట్లు ఆర్ఓ తెలిపారు.

సీనియర్ జడ్జి శంకరరావుకి ఘనసన్మానం

ప్రజాశక్తి-సోమందేపల్లి

సీనియర్ సివిల్ జడ్జి ఎం.శంకరరావు బదిలీపై అనంతపురం కోర్టుకు వెళ్తున్న సందర్భంగా శుక్రవారం పెనుకొండ పట్టణంలోని కోర్టు ఆవరణలో ఉన్న న్యాయవాదుల విశ్రాంతి భవనంలో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపాల సయ్యద్, ఎజిపి ఎం.భాస్కర్‌రెడ్డి, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు జి.మదన్‌మోహన్‌రెడ్డి తదితరులు జడ్జిని శాలువా, పూలమాలలతో సన్మానించారు. జడ్జి శంకర్‌రావు మాట్లాడు తూ పెనుకొండలో జడ్జిగా పని చేయడం ఎంతో ఆనందంగా, స్ఫూర్తిదాయకంగా ఉంద న్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు టి.చంద్రశేఖర్‌రెడ్డి, జి.మల్లిరెడ్డి, శివారెడ్డి, అబూబకర్, వై.లక్ష్మీనారాయణ, విశ్వనాథ్, ఆసిఫ్, సుదర్శన్ రెడ్డి, న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షులు బి.మోహన్ నాయక్, జనరల్ సెక్రటరీ జి.శరత్ బాబు, జాయింట్ సెక్రటరీ వైసి.అశ్వర్థనారాయణ, కోశాధికారి డి.రాజేష్ నాయక్, లైబ్రరీ సెక్రటరీ ఎస్.విశ్వనాథ్‌నాయక్, సహాయ కార్యదర్శులు జి.దయానందరెడ్డి, ధర్మేంద్రరెడ్డి, బి.కృష్ణమూర్తి, బి.శ్రీరా ములు, న్యాయవాదులు ఎల్.విక్రాంత్ నాయక్, బి.బాలాజీ, జి.ప్రకాష్‌కుమార్, టి.కోమల, ఆర్.ఆశాలత, ప్రత్యూష, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఎం.బలూల్‌బాషా, కోర్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

జడ్జి ఎం.శంకరరావును సన్మానిస్తున్న న్యాయవాదులు

కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఇఒ మీనాక్షి

పోటీతత్వం అలవర్చుకోవాలి : డిఇఒ

లేపాక్షి : విద్యార్థులు చిన్నతనం నుంచే పోటీతత్వం అలవర్చుకోవాలని డిఇఒ మీనాక్షి సూచించారు. జిల్లా స్థాయి ప్రేరణ ఉత్సవాలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక నవోదయ పాఠశాలలో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 9వ తరగతి చదువుతూ పాఠశాల స్థాయిలో ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డిఇఒ మాట్లాడుతూ చిన్నతనం నుంచే పోటీతత్వం అలవర్చుకొని, చదువులో మంచి ప్రతిభ కనబరిచి పాఠశాల, గురువులు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. జ్ఞాన సముపార్జన ద్వారా జ్ఞాపకశక్తి పెరిగి నూతన విషయాలు నేర్చుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు ఇస్మాయిల్, ఎంఇఒలు నాగరాజు, కుళ్లాయప్ప, నవోదయ ప్రిన్సిపల్ నాగరాజు, మహేంద్రరెడ్డి, ఉపాధ్యాయులు, ఎంఆసి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ధర్మవరంలో తాగునీటి సరఫరా బంద్

ధర్మవరం టౌన్ : మున్సిపాలిటీ పరిధిలో శనివారం తాగునీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తంబాపురం వాటర్ వర్క్స్, సుబ్బారావు పేట వద్ద పైపులైన్ లీకేజీ కావడంతో నీరు వృథాగా పోతోంది. వాటి మరమ్మతుల కారణంగా నీటి సరఫరాను నిలిపివేస్తున్నామని, పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

పోలీసుల సమక్షంలో గదిని సీజ్ చేసిన అధికారులు

'ఆ గది కూడా సీజ్'..!

రాయదుర్గం రూరల్ : పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న వాణిజ్య సముదాయంలోని 1వ నెంబర్ గదిని శుక్రవారం ఎట్టకేలకు అధికారులు పోలీసుల సమక్షంలో సీజ్ చేశారు. 8 గదుల వాణిజ్య సముదాయం ఉపయోగంలోకి వచ్చి 56 నెలలైనా జిల్లా పరిషత్, మండల పరిషత్ ఖజానాకు ఒక్క రూపాయి కూడా చేరలేదన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 15వ తేదీ జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ రమణారెడ్డి వాణిజ్య సముదాయంలోని 7 గదులను సీజ్ చేసిన విషయం తెలిసిందే. 1వ నెంబర్ గదిలో ఉన్న న్యాయవాదులు రాజేష్, ప్రతాపరెడ్డి విజ్ఞప్తి మేరకు మేరకు డిప్యూటీ సిఇఒ గడువు ఇవ్వడం వివాదాస్పదమైంది. ఈ పరిణామాలపై ప్రజాశక్తిలో సమగ్ర వివరాలతో వరుస కథనాలు ప్రచురితమ య్యాయి. ఎట్టకేలకు వాణిజ్యసముదానికి సంబంధించిన 8 గదులను మండల పరిషత్ అధికారులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దీనిపై ఎంపిడిఒ అల్లాబకాష్ మాట్లాడుతూ వాణిజ్య సముదాయంలోని 8 గదులను మండల పరిషత్ ఆధీనంలోకి తీసుకున్నట్లు జిల్లా స్థాయి అధికారులకు నివేదించామని, వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రమాదాల నివారణపై అవగాహన తప్పనిసరి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరికీ అవగాహన తప్పనిసరి అని ఫైర్ ఆఫీసర్ రాజు తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో ఆరో రోజైన శుక్రవారం పట్టణంలోని అరుణ్, స్పందన ఆసుపత్రుల్లో పని చేస్తున్న సిబ్బంది, యాజమాన్యానికి అగ్ని ప్రమాదాలు, అందులోని రకాలు, పేషెంట్స్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ప్రమాదాలు జరిగినప్పుడు ఆర్పే పద్ధతులను తెలిపారు. అనంతరం అగ్ని ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన విధి విధానాలను తెలిపే కరపత్రాలు, బ్రోచర్లను పంపిణీ చేశారు. వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. వ్యాపారులు, ఇతర వాణిజ్య సంస్థలు విద్యుత్ వినియోగంలో తగిన జాగ్రత్తల ను తీసుకుంటూ, రాత్రిపూట దుకాణంలో మెయిన్ స్విచ్‌ను ఆఫ్ చేసి తాళం వేసుకొని వెళ్లాలన్నారు. ప్రతిఒక్కరూ అగ్నిమాపక పరికరాలను తప్పనిసరిగా ఉంచుకోవాలని, తద్వారా ప్రమాదాలను నివారిం చే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం, సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

స్పందన ఆసుపత్రిలో ప్రపంచ కాలేయ దినోత్సవం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

కాలేయం(లివర్) విటమిన్లను నిల్వ చేస్తుందని స్పందన హాస్పిటల్ డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా తెలిపారు. ఆసుపత్రిలో శుక్రవారం వరల్డ్ లివర్ డే నిర్వహించారు. వారు మాట్లాడుతూ శరీర అవయవాల్లో ముఖ్యమైంది కాలేయం అన్నారు. ఆహారంలో కార్బొహైడ్రేట్స్, ప్రొటీన్స్, ఫ్యాట్స్ జీర్ణ ప్రక్రియలో ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. మనం తీసుకునే మందులు, కొలెస్ట్రాల్, తదితర వాటిని శరీరం నుంచి బైల్ ద్వారా తొలగిస్తుందని తెలిపారు. రక్తంలోని అధిక గ్లూకోజ్‌ను కాలేయం తీసుకొని, గ్లైకోజిన్ రూపంలో నిల్వ చేస్తుందన్నారు. శరీరానికి అవసరమైన రక్తం గడ్డ కట్టే పదార్థాలను కూడా తయారు చేస్తుందన్నారు. ఇమ్యూన్ ఫ్యాక్టర్స్‌ను తయారు చేయడం ద్వారా రక్తంలోని బ్యాక్టీరియాను తొలగిస్తుందన్నారు. ఎక్కువగా ఆల్కహాల్ తీసుకోవడం, వైరల్ ఇన్‌ఫెక్షన్ వల్ల కాలేయం దెబ్బతింటుందన్నారు. కుక్కలను పెంచుకోవడం, గొర్రెలతో సన్నిహితంగా ఉండటం ద్వారా హైడిటిట్ వ్యాధి సంక్రమించే అవకాశం ఉందన్నారు. ఆల్కహాల్ వల్ల సిరోసిస్, కడుపు ఉబ్బడం, రక్తనాళాలు కడుపులో పగలడం వల్ల చనిపోయే అవకాశం ఉందన్నారు. జాండీస్ వచ్చినా లివర్ పనితీరులో మార్పు వస్తుందన్నారు. హెపటైటిస్ బి వ్యాక్సిన్ వేసుకోవడం ద్వారా లివర్‌ను వైరల్ ఇన్‌ఫెక్షన్ నుంచి కాపాడుకునే అవకాశం ఉందన్నారు.

'సంక్షేమం' కొనసాగాలంటే మళ్లీ జగనే రావాలి

పెనుకొండ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్

ప్రజాశక్తి-గోరంట్ల

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలని పెనుకొండ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. ఆమె శుక్రవారం మండలంలోని జీనవాండ్లపల్లి గ్రామంలో రోడ్ షో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వైసిపి పాలనలో పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. జీనవాండ్లపల్లి సమీపంలో జగనన్న కాలనీ ఏర్పాటు చేసి ఇల్లు లేని నిరుపేదల జీవితాల్లో ఆనందం నింపిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య, వైద్యం అందించారన్నారు. కావున ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ నెల 25వ తేదీ నామినేషన్ వేస్తానని, మండలం నుంచి వేలాది మంది తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ప్రచారంలో సర్పంచి ప్రభాకర్‌రావు, ఉప సర్పంచి శ్రీనివాసులు, శివారెడ్డి, హరినాథ్‌రెడ్డి, సాయి, గంగప్ప, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సోమందేపల్లి : జగన్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన సాధ్యమని పెనుకొండ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెవి.ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. ఆమె పెనుకొండ నగర పంచాయతీలోని 19, 20వ వార్డుల్లో, కోనాపురం, మంగాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆమెకు నగర పంచాయతీ కోఆప్షన్ సభ్యులు వెంకటరామిరెడ్డి, తదితరులు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్లు సునీల్, జయశంకర్‌రెడ్డి, కౌన్సిలర్లు సుధాకర్‌రెడ్డి, మారుతి, రఘునాథ్‌రెడ్డి, గణేష్, బోయ బాబు, ఫరీద్, తయూబ్ సద్దాం, భాస్కర్‌నాయక్, శేషాద్రి, టౌన్ కన్వీనర్ నరసింహ, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ప్రచార రథంపై నుంచి మాట్లాడుతున్న ఉషశ్రీ చరణ్

రోడ్ షోలో మాట్లాడుతున్న వైసిపి అభ్యర్థి శ్రీధర్‌రెడ్డి

వైసిపి అభ్యర్థి శ్రీధర్‌రెడ్డి రోడ్‌షో

పుట్టపర్తి క్రైమ్ : పుట్టపర్తి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. శుక్రవారం పుట్టపర్తి రూరల్ మండల కేంద్రంలోని వెంగళమ్మ చెరువు, చెర్లోపల్లి పంచాయతీలలో ఈ రోడ్‌షో కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైసిపిని ఆదరించాలని కోరారు. 2019 ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి అవుటాల రమణారెడ్డి, ఎంపిపి ఏవి రమణారెడ్డి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, వైస్ చైర్మన్లు శ్రీ లక్ష్మీ నారాయణ రెడ్డి, తిప్పన్న, కౌన్సిలర్లు చెరువు భాస్కర్ రెడ్డి, సాయి గీత, సూర్య గౌడ్, భువనేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు.

బుక్కపట్నం : ప్రజలకు సంక్షేమాన్ని అందించే ప్రభుత్వాన్ని తిరిగి ఎన్నుకుందామని వైసిపి నాయకుడు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండలంలోని రెడ్డివారి పల్లి, మదిరేపల్లి తండా, మధిర బైలు, తదితర గ్రామాలలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీధర్ రెడ్డి, కన్వీనర్ సుధాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

మద్యపాన నిషేధంపై మాట తప్పిన జగన్

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

మద్యపానాన్ని దశల వారీగా రద్దు చేసిన తర్వాతే మళ్లీ ఎన్నికల్లో ఓటు అడుగుతానని మాట ఇచ్చిన వైసిపి అధినేత వైఎస్.జగన్మోహన్‌రెడ్డి మాట తప్పి ఇప్పుడు ఎలా ఓట్లు అడుతున్నారని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరారెడ్డి ప్రశ్నించారు. ఆమె శుక్రవారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, స్థానిక టిడిపి శ్రేణులతో కలిసి మండలంలోని జగరాజుపల్లి, కప్పలబండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు, యువకులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ప్రకటించిన బాబుష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్‌సిక్స్, మినీమేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా బికె.పార్థసారధిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గెలిపిస్తే నియోజకవర్గానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తానని హామీ ఇచ్చారు. పల్లె రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో టిడిపి హయాంలో చేసిన అభివృద్ధి తప్ప వైసిపి పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. రైతులను పూర్తిగా విస్మరించిన జగన్‌ది రైతు భక్షక ప్రభుత్వమని అభివర్ణించారు. టిడిపి అధికారంలోకి వస్తేనే రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయ్‌కుమార్, నాయకులు పుల్లప్ప, శ్రీరామిరెడ్డి, బొమ్మయ్య, శ్రీరామ్‌నాయక్, నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగరాజుపల్లిలో టిడిపి కరపత్రాలు పంపిణీ చేస్తున్న పల్లె సింధూరారెడ్డి, రఘునాథరెడ్డి, తదితరులు

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

పెనుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ

ప్రజాశక్తి-రొద్దం

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని పెనుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. ఆమె శుక్రవారం మండలంలోని తురకలా పట్నం గ్రామం నుంచి పెద్దపల్లి, పాతర్లపల్లి, పెద్ద కోడిపల్లి, లోచర్ల, బూచర్ల, కొత్తూరు, రాగిమేకలపల్లి, కోగిర, ఎల్‌జిబి నగర్ వరకు గ్రామ గ్రామాన రోడ్ షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ మళ్లీ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలన్నా, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నా చంద్రబాబు అధికారంలోకి రావడం ద్వారానే సాధ్యమన్నారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ సిక్స్, మినీమేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలను ప్రజలకు వివరించారు. కంబాలపల్లి పంచాయతీలో సర్పంచి మంజు ఆధ్వర్యంలో పది వైసిపి కుటుంబాలు సవితమ్మ సమక్షంలో టిడిపిలో చేరాయి. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరహరి, సుబ్బరత్నమ్మ, నరసింహులు, చంద్రమౌళి, చిన్నప్పయ్య, జివిపి నాయుడు, లీలావతమ్మ, అశ్వర్థ నారా యణ, కంబాలపల్లి సర్పంచి మంచు, మనోహర్, హరీష్, నాగరాజు, వీరాంజి, గుబ్బరంపల్లి రవి, రాజప్ప, క్రిష్టప్ప, ప్రభాకర్, ఆది, తిమ్మయ్య, శ్రీనివాసులు, షణ్ముఖ, తదితరులు పాల్గొన్నారు.

ప్రచార రథంపై నుంచి ప్రజలకు నమస్కరిస్తున్న సవితమ్మ

టిడిపికి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రాజీనామా

కదిరి టౌన్ : కదిరి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురయా భాను టిడిపికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆమె తన స్వగృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తన రాజీనామా లేఖను తన భర్త షేక్ బాబ్జాన్‌తో కలిసి మీడియా ముందు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషిచేసామని అన్నారు. ప్రస్తుతం కొన్ని అనివార్య కారణాల వలన పార్టీకి రాజీనామా చేస్తున్నామని చెప్పారు. త్వరలో భవిష్యత్తు కార్యాచరణ తెలియజేస్తామని ఆమె వివరించారు.

వైసిపిలో పలువురు చేరిక

కదిరి టౌన్ : కదిరి నియోజకవర్గంలో టిడిపికి బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు షేక్ బాబ్ జాన్ తోపాటు మరికొంత మంది శుక్రవారం వైసిపిలో చేరారు. వారికి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్, హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు వజ్ర భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ భాషాలు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ మాట్లాడుతూ ప్రజాదరణ కలిగిన జననేత జగనన్న పై హత్యాయత్నం చేయడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో ఎస్ఎండి. ఇస్మాయిల్, పరికి సాదిక్‌భాషా పాల్గొన్నారు.

కంది కుంట ఎన్నికల ప్రచారం

తనకల్లు : కదిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ శుక్రవారం తనకల్లు మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని చీకటి మానిపల్లి, పరమటి వారి పల్లి, పూలకుంట, ఎర్రగుంటపల్లి, మలిరెడ్డిపల్లి, తదితర గ్రామాలలో టిడిపి శ్రేణులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ కూటమి అధికారం చేపట్టిన తర్వాత చేపట్టబోయే సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ శంకర్ నాయుడు, రాజారెడ్డి, నాయకులు బడా కోటిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కావడి ప్రవీణ్ కుమార్, గేమే నాయక్ తండ సర్పంచ్ కాంతమ్మ, పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న కందికుంట, నాయకులు

200 కుటుంబాలు టిడిపిలోకి చేరిక

తనకల్లు మండలంలోని బొంతలపల్లి గ్రామంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున టిడిపిలోకి చేరారు. పార్టీలో చేరిన వారందరికీ కందికుంట వెంకటప్రసాద్ టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. గ్రామానికి చెందిన నీలకంఠారెడ్డి, చాకి సెంటర్ నరసింహులు, మరియు ఫ్యామిలీ, జక్కల ఆదిశేషు చిన్నన్న జక్కల సుబ్బరాము, తదితరులు టిడిపిలో చేరారు.

కూటమి అభ్యర్థిని ఆశీర్వదించండి: టిడిపి

ధర్మవరం టౌన్ : ధర్మవరం నియోజకవర్గ కూటమి(టిడిపి, బిజెపి, జనసేనపార్టీ) అభ్యర్థి సత్యకుమార్‌యాదవ్‌ను ఎన్నికల్లోఓ ఆశీర్వదించాలని టిడిపి నాయకులు ప్రజలను కోరారు. వారు శుక్రవారం పట్టణంలోని 29, 30, 31, 32 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ప్రకటించిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్‌సిక్స్, మినీమేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా సత్యకుమార్‌యాదవ్‌ను, ఎంపిగా బికె పార్థసారధిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అలాగే వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక ఎమ్మెల్యే అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, భూకబ్జాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు కమతం కాటమయ్య, పరిశే సుధాకర్, ఫణికుమార్, పురుషోత్తంగౌడ్, నాగూర్‌హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, కరెంట్ ఆది, మాధవరెడ్డి, భాస్కర్‌చౌదరి, కేశగాళ్ల శీన, గోపాల్, నారాయణస్వామి, ఉస్మాన్ పాల్గొన్నారు

వైసిపి నాయకుల విస్తృత ప్రచారం

పామిడిలో ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-పామిడి

గుంతకల్లు నియోజక వర్గ వైసిపి అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డికి మద్దతుగా శుక్రవారం యువ నేత మంజునాథరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి పట్టణం లోని 5, 6, 7 వార్డుల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. వారు ఇంటింటికీ వెళ్లి రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి వైసిపిని ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికల్లో వైసిపి ప్రభంజనం సృష్టిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రతిఒక్కరూ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డిని, ఎంపిగా శంకరనారాయణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో భోగాతి మురళీమోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కొండాపురం సునీల్‌రెడ్డి, జోజోడేకుమార్, పార్వతీశరెడ్డి, మిడుతూరు రామచంద్ర, మహేశ్వర్‌రెడ్డి, కుమ్మెత లక్ష్మి, నీలూరు రమణారెడ్డి, నాగూర్ ఈశ్వర్‌రెడ్డి, నీలకంఠారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, పరియాద్, రజాక్, గౌస్, రంగనాయకులు, బబ్లు, కాశీం పాల్గొన్నారు.

వైసిపిని గెలిపించండి : మక్బూల్

కదిరిటౌన్ : వచ్చే ఎన్నికలలో వైసిపిని గెలిపించాలని ఆపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ కోరారు. శుక్రవారం పట్టణంలోని ఐదవ వార్డులో ఆ పార్టీ యువ నాయకుడు ప్రణీత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రభంజనం సృష్టించబోతుందని ధీమా వ్యక్తంచేశారు.రాష్ట్రంలో 60శాతం ప్రజలు సీఎం జగనన్న వెనుక ఉన్నారన్న సత్యాన్ని జీర్ణించుకోలేని కూటమి సభ్యులు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ప్రచారంలో వజ్ర భాస్కర్‌రెడ్డి, పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, ఎస్ఎండి ఇస్మాయిల్, బత్తల హరిప్రసాద్, బత్తల వెంకటరమణ, మున్సిపల్ వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు జిలాన్ భాషా, లీగల్ సెల్ జోనల్ ఇన్‌ఛార్జి లింగాల లోకేశ్వర్ రెడ్డి, స్థానిక నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి నాయకుల ముమ్మర ప్రచారం

సోమందేపల్లి : పెనుకొండ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్‌కు మద్దతుగా సర్పంచి గంగాదేవి నరసింహ మూర్తి, నియోజకవర్గ వైసిపి నాయకులు రమాకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మేజర్ పంచాయతీ పరిధిలోని సప్తగిరి కాలనీలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. వారు ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. వారు మాట్లాడుతూ ఐదేళ్లలో మునుపెన్నడూ లేని విధంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే మరోమారు వైసిపిని ఆదరించాలని కోరారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పెనుకొండ ఎమ్మెల్యేగా ఉషశ్రీచరణ్‌ను, ఎంపిగా బోయ శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సజ్జారెడ్డి, నరసింహమూర్తి, వైస్ ఎంపిపి వెంకటనారాయణ రెడ్డి, కంబాలప్ప, నరసింహమూర్తి పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న వైసిపి నాయకులు

కొనసాగిన నామినేషన్ల పర్వం

నామినేషన్ దాఖలు చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మధుసూదన్‌రెడ్డి

ఉరవకొండ : అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి రెండోరోజు శుక్రవారం కూడా నామినేషన్ల పర్వం కొనసాగింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈమేరకు తన నామినేషన్ పత్రాలను నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, కాంగ్రెస్ నాయకులు నిఖిల్‌నాథ్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి, లీగల్ అడ్వైజర్ పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేస్తున్న జెసి అస్మిత్‌రెడ్డి

తాడిపత్రి : తాడిపత్రి నియోజకవర్గానికి రెండు నామినేషన్లు దాఖలైనట్లు ఇఆర్ఒ రాంభూపాల్‌రెడ్డి తెలిపారు. టిడిపికి చెందిన జెసి అస్మిత్‌రెడ్డి నామినేషన్, ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీకి సంబంధించి నల్లాని రమేష్‌నాయుడు ఒక్కో సెట్ చొప్పున నామినేషన్ పత్రాలు సమర్పించినట్లు తెలిపారు. కాగా జెసి అస్మిత్‌రెడ్డి భారీ ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని రిటర్నింగ్ అధికారి రాంభూపాల్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అస్మిత్‌రెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలో జెసి కుటుంబానికి అండగా నిలబడిన ప్రతి ఒక్కరికీ అండగా ఉండాటనన్నారు. ఇప్పటికే తన విజయం ఖాయమైందని, అయితే మంచి మెజారిటీ కోసం మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, జెసి పవన్‌కుమార్‌రెడ్డి, కూటమి నేతలు శ్రీకాంత్‌రెడ్డి, రంగనాథ్‌రెడ్డి, హనుమంతురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. తెలుగు రాజ్యాధికార పార్టీ అభ్యర్థి వెంకటసుబ్బన్న, ఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ చెందిన కప్పల నాగరాజు నామినేషన్లు దాఖలు చేశారు.

అనంతపురం : రాప్తాడు అసెంబ్లీ స్థానానికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తరుపున శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యే తల్లిదండ్రులు తోపుదుర్తి ప్రేమకుమారి, ఆత్మారామిరెడ్డి, నాయకులు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

పార్లమెంట్ స్థానానికి ఒక నామినేషన్

అనంతపురం కలెక్టరేట్ : అనంతపురం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో పార్లమెంట్ స్థానానికి పోటీ చేసే అభ్యర్థి నుంచి ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి వినోద్‌కుమార్ తెలిపారు. తాడిపత్రిలోని జయనగర్ కాలనీకి చెందిన పామిశెట్టి చౌడేశ్వరి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసినట్లు తెలిపారు.

'అనంత' అభివృద్ధే లక్ష్యం

స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి బిల్లా లక్ష్మీకిరణ్‌కుమార్‌యాదవ్

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

రాబోయే ఎన్నికల్లో స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆదరించి గెలిపిస్తే అనంతపురం నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని బిల్లా లక్ష్మీకిరణ్‌కుమార్‌యాదవ్ తెలిపారు. తాను సాధారణ మధ్య తరగతి కుటుంబానికి చెందినవాడిని అన్నారు. ఉద్యోగం కోసం ఎదురుచూస్తూ నోటిఫికేషన్లు రాకపోవడంతో లైసెన్స్ సర్వేయర్‌గా పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కేవలం డబ్బు ఉంటేనే పోటీ చేయాలనే ఆలోచన సమాజంలో ఉందన్నారు. కానీ నియోజకవర్గ ప్రజల సమస్యలు తెల్సిన సామాన్యుడు కూడా పోటీ చేయగలడని తెలియచేయడానికే తాను పోటీ చేస్తున్నానన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలు తాగునీరు, పారిశుధ్యం, ట్రాఫిక్, రోడ్లు, మురుగు కాలువలు, నిరుద్యోగం, విద్యుత్, పేదలకు ఇల్లు వంటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వ్యాపారుల సమస్యలు వర్ణణాతీతం అన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కావున అనంతపురం అర్బన్ ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యావంతులు, విద్యార్థులు, నిరుద్యోగులు తనకు ఒక్క అవకాశం ఇచ్చి తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఆదరిస్తే తాగునీటి సమస్య పరిష్కరిస్తాం: శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-పుట్లూరు

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బండారు శ్రావణిశ్రీ

వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపిస్తే గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూస్తానని బండారు శ్రావణిశ్రీ హామీ ఇచ్చారు. శుక్రవారం మండలంలోని గొల్లపల్లి, సూరేపల్లి, చింతకుంట గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాబు, బాల రంగయ్య, కులశేఖర్‌రెడ్డి, గోవర్ధనరాజు, రామమునిరెడ్డి, బి.రామచంద్రారెడ్డి, శివారెడ్డి, బ్రహ్మయ్య, రంగయ్య, శ్రీనివాసులునాయుడు పాల్గొన్నారు.

50 కుటుంబాలు టిడిపిలో చేరిక

మండల పరిధిలోని చింతకుంట, కందికాపుల గ్రామాల్లో దాదాపు 50 కుటుంబాలు వైసిపిలో చేరాయి. ఈ సందర్భంగా బండారు శ్రావణిశ్రీ వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కందిగాపుల సర్పంచి శివరామయ్య, మాజీ సర్పంచి శివ నారాయణ, మాజీ ఎంపిటిసి గోపాల్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

'కూటమి'పై ప్రజల్లో అసహ్యం : విశ్వ

ప్రజాశక్తి-వజ్రకరూరు

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విశ్వేశ్వరెడ్డి

కేవలం సొంత రాజకీయ అవసరాల కోసం పొత్తు పెట్టుకున్న తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమిని ప్రజలు అసహ్యించుకుంటున్నారని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం ఉరవకొండలోని 1వ వార్డు బెస్తవీధి, పాతమార్కెట్, అయ్యర్ వీధి, ఉల్లిగడ్డవీధిలతోపాటు వజ్రకరూరు మండల పరిధిలోని పిసి.కొత్తకోట, పిసి చిన్న ప్యాపిలి, పిసి పెద్ద ప్యాపిలి, ప్యాపిలి తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014-19లో బిజెపి రాష్ట్రానికి మోసం, అన్యాయం చేసిందని చెప్పి ఇప్పుడు సిగ్గు లేకుండా చంద్రబాబు వాళ్లతోనే ఎలా పొత్తు పెట్టుకున్నారని నిలదీశారు. ఎలాగైనా అధికారంలోకి రావాలని చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారన్నారు. ఎన్ని చేసినా చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు అన్నారు. రాష్ట్రంలో ముస్లిం, మైనార్టీలకు పెద్దపీట వేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఇకపోతే ఉరవకొండలో పయ్యావుల కేశవ్ నాడు 14 సర్వే నెంబర్లు వేసి దొంగ పట్టాలు పంచి ప్రజలను మోసం చేస్తే తాము వచ్చాక వాటిని సరిదిద్ది స్థలాలు ఇవ్వడమే కాకుండా ఇళ్లు నిర్మించి ఇచ్చామమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉరవకొండలో వైసిపి జెండా ఎగరవేయడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా శంకరనారాయణను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు : విడపనకల్ మండల కేంద్రంలో వెలసిన సుంకలమ్మ అవ్వ రథోత్సవంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వైసిపి అఖండ విజయం సాధించి మరోసారి జగన్ సిఎం కావాలని కోరారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు విశ్వేశ్వరరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సిపి వీరన్న, సీనియర్ నాయకులు కరణం భీమిరెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, యూత్ విభాగం మండల అధ్యక్షుడు దేశాయ్ సిద్ధార్థ, ఎస్సీ సెల్ నాయకులు సుంకన్న, ఎంపిటిసి తిమ్మరాజు, సచివాలయ కన్వీనర్ నాగరాజు, గృహ సారధి ఉలిగన్న, తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లలో మీరు చేసిన అభివృద్ధి ఏంటి..

టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

దగ్గుపాటి ప్రసాద్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు, కార్యకర్తలు

ఐదేళ్ల కాలంలో ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి నియోజకవర్గానికి చేసిందేమి ప్రజలకు చెప్పాలని అనంతపురం అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. శుక్రవారం నగర సమీపంలోని చంద్రబాబునాయుడు కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకావలను వివరించారు. ఈ సందర్భంగా ఆయనకు కాలనీలో అడగుడగునా పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోనే వికలాంగులకు ఇళ్ల పట్టాలు ఇస్తామన్నారు. రుద్రంపేట పంచాయతీలో కనీస మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలంతా సైకో పాలనను సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

చంద్రబాబును విమర్శించే స్థాయి 'అనంత'కు లేదు..

టిడిపి అధినేత చంద్రబాబుని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డికి లేదని దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబును కుప్పంలో ఓడించడం కాదని, ముందు పులివెందులలో మీ పొద్దు మునిగిందని ఎద్దేవా చేశారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా పని చేసిన చంద్రబాబు రాష్ట్రానికి ఎంత సేవ చేశారో ప్రజలకు తెలుసు అన్నారు. నాడు దళితుడిని చంపిన అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లే చేసి మళ్లీ పార్టీలోకి తెచ్చుకున్నాడని విమర్శించారు. ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయమని, కూటమి ప్రభుత్వం రాబోతోందని ధీమా వ్యక్తం చేశారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న అతిథులు

సంబరంగా 'జెఎన్‌టియు' వార్షికోత్సవం

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల కళాశాల వార్షికోత్సవం, కళాశాల వార్షిక క్రీడా సంబరాలను ప్రిన్సిపాల్ ఎస్.వి.సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం సంబరంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వర్సిటీ రెక్టార్ ఎం.విజయ్‌కుమార్ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రెక్టార్ మాట్లాడుతూ సాంకేతిక విద్యార్థులు వారికి నచ్చిన రంగంలో రాణించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. మీరు కుడా భాగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ సి.శశిధర్, వైస్ ప్రిన్సిపాల్ ఇ.అరుణకాంతి, స్టూడెంట్ యూనియన్ కోఆర్డినేటర్ బి.జోజిరెడ్డి, డైరెక్టర్లు జి.వి.సుబ్బారెడ్డి, ఎన్.విశాలి, ఆర్.కిరణ్మయి, ఆర్. పద్మసువర్ణ, ఎ.సురేష్ బాబు, సీనియర్ ఆచార్యులు పి.ఆర్.భానుమూర్తి, శంకర్ శేఖర్ రాజు, డి.విష్ణువర్ధన్, మాధవి, శివకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభంజనం ఖాయం : 'అనంత'

ప్రజాశక్తి-అనంతపురం

కరపత్రం అందజేస్తున్న అనంత వెంకటరామిరెడ్డి

రాష్ట్రంలో మరోసారి వైసీపీ ప్రభంజనం ఖాయమని ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం నగరంలోని 12వ డివిజన్‌లో 'ఇంటింటికీ వైసీపీ' నిర్వహించారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి వల్ల రాష్ట్ర ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. 2014 నుంచి 2019 వరకూ వారు కలిసే ఉన్నారని, అప్పట్లో అన్నింట్లో వైఫల్యం చెంది అవినీతిలో కూరుకుపోయారని విమర్శించారు. అవకాశవాద రాజకీయాలు చేస్తున్న కూటమికి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ముస్లింలకు అమలవుతున్న 4 శాతం రిజర్వేషన్లపై మూడు పార్టీలు స్పష్టమైన అభిప్రాయం తెలియజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రమంతా మళ్లీ వైఎస్ జగన్ సీఎం కావాలని కోరుకుంటోందని, రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

పలువురు వైసిపిలో చేరిక

రుద్రంపేట పంచాయతీ చంద్రబాబు కాలనీకి చెందిన సుమారు వంద కుటుంబాలు వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వైసిపిలో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి స్వగృహంలో కండువాలు కప్పి ఆహ్వానించారు. వైసిపిలోకి చేరిన వారిలో పెనకచర్ల బాలయ్య, పాలచెర్ల రవికుమార్, రామదాసు, రామకృష్ణ, సాదిక్‌వలి, పెద్దఎత్తున మహిళలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పద్మావతి, వైసిపి నేతలు చంద్రశేఖర్‌రెడ్డి, గోవిందరెడ్డి, సాదిక్, వెంకటేష్‌నాయక్, రాజూనాయక్, విజయ్, తిరుపతినాయుడు, ఆదినాయక్, మాజీ ఎంపిటిసి రాఘవరెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికలకు పూర్తిస్థాయిలో సన్నద్ధత

కార్యచరణ రూపొందించుకోవాలి

అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు లోబడి కార్యాచరణ రూపొందించుకుని జిల్లాలో ఎన్నికలకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గం ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే ఆదేశించారు. శుక్రవారం నాడు అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ఎన్నికల వ్యయ పర్యవేక్షణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షిండే మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, సజావుగా నిర్వహించాలన్నారు. వ్యయ పరిశీలనకు సంబంధించి క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిని రిపోర్టుల రూపంలో అందించాలన్నారు. అనంతరం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచనల మేరకు జిల్లాలో పకడ్బందీగా వ్యయ పరిశీలన చేపడుతున్నామని పేర్కొన్నారు. అన్ని రకాల ఫిర్యాదులకు సంబంధించి 24 గంటల్లోగా విచారణ పూర్తి చేసి రిపోర్టులు అందించడం జరుగుతోందని తెలిపారు. స్వీప్ యాక్టివిటీల కార్యక్రమం కింద ఓటింగ్ శాతం పెంచడంపై ఓటర్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్‌ఒ జి.రామకృష్ణారెడ్డి, డిసిఇ అరుణకుమారి, పార్లమెంటరీ నియోజకవర్గం ఎఆర్‌వో రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే

ఎన్నికల వ్యయ పరిశీలకుల సహాయక అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

జాగ్రత్తగా విధులు నిర్వహించాలి

కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఎన్నికల వ్యయ పరిశీలకుల సహాయక బృందం ఎన్నికల విధుల్లో జాగ్రత్తగా పనిచేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వి.వినోద్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం నాడు అనంతపురం కలెక్టర్‌లో ఎన్నికల వ్యయ పరిశీలకుల సహాయకులతో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బంది అందరూ గుర్తింపు కార్డులు తప్పనిసరిగా ధరించాలన్నారు. అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన విధులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్‌ఒ జి.రామకృష్ణారెడ్డి, డిసిఇ అరుణకుమారి పాల్గొన్నారు.

చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన చందా రాఘవ

చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన ధర్మవరం వైసిపి నాయకులు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సమక్షంలో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణానికి చెందిన చేనేత వ్యాపారి, వైసీపీ నాయకులు చందా రాఘవ తన అనుచరులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం రాయదుర్గంకు విచ్చేసిన చంద్రబాబు నాయుడును చందా రాఘవ, చందారవి, జింకా పురుషోత్తం, దాసరి నర్సి, చందులతో పాటు 150 మంది కలిసి చేనేత మగ్గం నమూనాను అందజేసి అనంతరం టీడీపీ పార్టీలోకి చేరారు. వీరికి చంద్రబాబునాయుడు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. సార్వత్రిక ఎన్నికల్లో ధర్మవరం కూటమి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ విజయానికి కృషిచేయాలని సూచించారన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

పుట్టపర్తి వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం లో కిలకరి మొబైల్ అకాడమీ రివ్యూ మీటింగ్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్‌వి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ గురించి వివరించారు. గర్భిణులు, బాలింతలు, సంవత్సరం లోపు పిల్లల ఆరోగ్య సంరక్షణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, కిలకారి ఫోన్ కాల్ ద్వారా డాక్టర్ అనిత ముందుగానే గుర్తుచేస్తోందని అన్నారు. అప్పుడు లబ్ధిదారులు సకాలంలో పరీక్షలు చేయించుకుంటారన్నారు. ఆశ నోడల్ ఆఫీసర్లు శిక్షణ తీసుకుని ఆశ వర్కర్స్ కు శిక్షణ ఇచ్చి మాత శిశు మరణాలు జరగకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. డాక్టర్ కృష్ణయ్య మాట్లాడుతూ ప్రతి ఆశా వర్కర్‌కి కిలకరి మొబైల్ అకాడమీ శిక్షణ ఇచ్చి ప్రతి గర్భిణీ పేరు రిజిస్ట్రేషన్ చేయించి కిలకరి సేవలు ఉపయోగించుకుని జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలని కోరారు. అనంతరం కిలకరి మొబైల్స్ అకాడమీ గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆశా నోడల్ అధికారులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డిఎంహెచ్‌ఒ, తదితరులు

సైకిల్ గుర్తుకు ఓటు వేయండి : పల్లె

ప్రజాశక్తి - పుట్టపర్తి

బుక్కపట్నం మండల పరిధిలోని అగ్రహారం, కొత్తకోట గ్రామాల్లో కూటమి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డికి మద్దతు గా మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజా పాలనపై అనుభవం ఉన్న వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లో ఐదేళ్లు దోపిడి రాజ్యం సాగిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మల్లిరెడ్డి, నాయకులు సుబ్బారెడ్డి, వారదప్ప, వెంకట నారాయణ రెడ్డి, అగ్రహారం లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ బాలు, గోపాలపురం గంగాధర్, శంకర, మంజునాథ్, దేవి శెట్టి రామాంజి,పెద్ద సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అపర్ణ రెడ్డి

వైసిపి ఎన్నికల ప్రచారం

పుట్టపర్తి క్రైమ్ : పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లిలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి తిరుగుతూ వచ్చే ఎన్నికలలో మరొకసారి ఎమ్మెల్యేగా దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఓబులపతి, వైస్ చైర్మన్ శ్రీ లక్ష్మీ నారాయణ రెడ్డి, కౌన్సిలర్ సాగీత రెడ్డి, మహిళా నాయకురాళ్లుసాయి లీల రెడ్డి, కవిత రెడ్డి, నాయకులు ఓబులరెడ్డి, అశ్వత్ రెడ్డి, రవి శంకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తా

కొత్తచెరువు రూరల్ : పుట్టపర్తి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తామని వడ్డెర సంఘం నాయకులు సిమెంట్ పోలన్న తెలిపారు. శుక్రవారం కొత్తచెరువు, ఎర్రవల్లి, లోచర్ల గ్రామాలలో పర్యటించిన ఆయన ఈనెల 24వ తేదీ రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నట్లు చెప్పారు. వడ్డెర్లకు టికెట్ ఇస్తామని చెప్పి చంద్రబాబు నాయుడు మోసం చేశారన్నారు. దీంతో తమ సత్తా ఏంటో ఈ ఎన్నికల్లో నిరూపిస్తామన్నారు. బీసీలు ఎస్సీలు తమకు మద్దతు పలుకుతున్నారన్నారు. వడ్డెర సోదరులు సంపూర్ణ మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు కృష్ణమూర్తి, ముత్యన్న, గంగులప్పా, సుధాకర్, చలపతి, సురేష్, శివ, రమణ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ కేంద్రాల వద్ద నిబంధనలు తప్పనిసరి

పుట్టపర్తి రూరల్ : అసెంబ్లీ ,పార్లమెంట్ నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద ఎన్నికల నిబంధనలు అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు తప్పక పాటించాలని పుట్టపర్తి డీఎస్పీ వాసుదేవన్ తెలిపారు. ఈనెల 18 నుండి ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ తరుణంలో ఎన్నికల నియమావళిలు అన్ని రాజకీయ పార్టీలవారు మీడియా మిత్రులు తప్పక పాటించాలన్నారు.

జనసేన పార్టీలో చేరిన వైసిపి నాయకులు

జనసేనలో 60కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-ఓబులదేవరచెరువు

మండలంలోని తంగే డుకుంట పంచాయతీలోని మద్దికవారిపల్లిలో వైసిపి నుంచి జనసేన పార్టీలోకి 60 కుటుంబాలు చేరాయి. జనసేన పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పత్తి చంద్రశేఖర్ సమక్షంలో మండల అధ్యక్షులు ఈశ్వర మేకల ఆధ్వర్యంలో దాదాపు 60 కుటుంబా లు జనసేన పార్టీలో చేరారు. వైసిపి 6వార్డు మెంబర్ లక్ష్మీపతి 7వ వార్డు రామ్మోహన్, మద్దక బాలచంద్ర, మద్దక అశోక్ , ధనుంజయ్, పవన్, మురళి , అనిల్, పవన్ కళ్యాణ్ , తరుణ్ కుమార్ , విష్ణువర్ధన్ తేజ, భాను చందర్, నవీన్ కుమార్ , రామ్మోహన్, కిరణ్ కుమార్ , రంజిత్, శ్రీనివాస్, భాను ప్రకాష్ జనసేనలోకి చేరారు.

కారు బోల్తా ... వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-కొత్తచెరువు

మండల పరిధిలోని బుచ్చయ్య గారి పల్లి సమీపంలో నారేపల్లి వెళ్లే రహదారి వద్ద కారు బోల్తా పడిన ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. ముదిగుబ్బ గ్రామానికి చెందిన కుమ్మర నాగేంద్ర రామగిరి మండలం నసనకోట ముత్యాలమ్మ గుడికి వెళ్లి కారులో తిరుగు ప్రయాణ మయ్యాడు. నారేపల్లి రహదారికి ఆయన కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నాగేంద్ర తలకు, కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం అనంతపురం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి-హిందూపురం

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని తేజా ఆసుపత్రి, ఎఆర్ ఆసుపత్రిలో అగ్నిమాపక అధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో అగ్నిప్రమాదాలపై వైద్యులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. మాక్ డ్రిల్ ద్వారా చూపించి, కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు, వైద్య ఆరోగ్య సిబ్బందితో పాటు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కదిరి టౌన్ : అగ్నిమాపక శాఖ వారోత్సవాలలో భాగంగా కదిరి పట్టణంలోని రిషిత హాస్పిటల్ వద్ద అగ్నిమాపక శాఖ అధికారులు ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాద నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మదన్ కుమార్, అగ్నిమాపక కేంద్రం అధికారి మన్సూర్, సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టపర్తి క్రైమ్ : అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఆరవ రోజు పుట్టపర్తి అగ్నిమాపక కేంద్రం సిబ్బంది శ్రీ సత్య సాయి హయ్యర్ మెడికల్ ఇన్స్టిట్యూట్, ఎనుములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే డాక్టర్లు, నర్సులు, సెక్యూరిటీ సిబ్బందికి, అక్కడికి విచ్చేసిన రోగులకు అగ్ని ప్రమాదాల గురించి వివరించారు. అగ్ని ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక జిల్లా సహాయ అధికారి నాగరాజు నాయక్, శ్రీ సత్య సాయి హయ్యర్ మెడికల్ ఇన్స్టిట్యూట్ చీఫ్ ఇంజనీర్ హరినాథ్, ఇంజనీర్ రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-కదిరి టౌన్

తలుపుల మండలం పెద్దన్న వారి పల్లి గ్రామం లో శ్రీకృష్ణ దేవాలయ నిర్మాణం కోసం వైసిపి రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు, డాక్టర్ బత్తల హరిప్రసాద్ విరాళం అందజేశారు. తనవంతు సాయంగా రూ. 50వేలను డాక్టర్ బత్తల వెంకటరమణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మద్రి రామయ్య, నరిమేని యెరికేలప్ప, తొపుల రమణ,మద్రి బయన్న,మద్రి కిట్టయ్య,మద్రి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
అనంతపురం
శనివారం 20
ఏప్రిల్ 2024

వికలాంగుల కోసమే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

గత, ప్రస్తుత ప్రభుత్వాలు వికలాంగుల సమస్యల పట్ల స్పందించలేదని వారి సమస్యలను పరిష్కరించేందుకే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి చట్టసభలో స్థానం సంపాదించాలన్నదే తమ ముఖ్య ఉద్దేశ్యమని వికలాంగుల సంఘం నాయకులు, స్వతంత్ర అభ్యర్థి తన కంటి నారాయణస్వామి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం వందలాదిమంది అభిమానులు కార్యకర్తలు నడుమ పుట్టపర్తి అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వికలాంగుల సమస్యలపై స్పందించే నాయకులు లేని కారణంగా తాను చట్టసభల్లో అడుగు పెట్టేందుకు ఈ నిర్ణయం తీసుకున్నానని తనను ఆశీర్వదించాలని కోరారు. గత ముఖ్యమంత్రులు ఎమ్మెల్యేలు, వికలాంగుల సమస్యలు తీర్చలేదని అందుచేత రాష్ట్ర వికలాంగుల సంఘం అధ్యక్షులు ఆదేశాలతో జిల్లా నాయకుల అండతో పుట్టపర్తి నియోజకవర్గ వికలాంగుల పక్షాన స్వతంత్ర అభ్యర్థిగా నిలబడుతున్నానని చెప్పారు. ఇప్పటికే తాను పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటించానని నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు తన దృష్టికి వచ్చాయని చెప్పారు. అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు ఒకరి మీద ఒకరు బురద జల్లుకోవడమే సరిపోయిందని పుట్టపర్తి అభివృద్ధి పట్టించుకోలేదని విమర్శించారు. వికలాంగుడైన తనకు అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వికలాంగుల సంఘం అధ్యక్షులు టిఎండి షఫీ, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎంకె. రామాంజనేయులు, జిల్లా కమిటీ మెంబర్లు ధనుంజయ, వీరేష్ బాబు, హరి, ఆంజనేయులు, నారాయణ ,బుక్కపట్నం, నల్లమాడ ,కొత్తచెరువు, పుట్టపర్తి, ఆమడగూరు, ఒడిసి మండలాల నుండి వందలాదిమంది అభిమానులు, వికలాంగులు పాల్గొన్నారు.

నాడు ప్రత్యర్థులు.. నేడు సహచరులు..!

జెడ్పీటీసీ అనూష గృహంలో బాలకృష్ణ, ఇక్బాల్, తదితరులు

ప్రజాశక్తి - చిలమత్తూరు

రాజకీయాలలో శాశ్వత శత్రువులు, నిరంతర మిత్రులు ఉండరన్నది మరోసారి రుజువైంది. 2019 ఎన్నికల్లో హిందూపురం నియోజక వర్గంలో ప్రధాన పార్టీలైన టీడీపీ, వైసీపీ నుండీ ఢీ అంటే ఢీ అని పోటి పడిన నందమూరి బాలకృష్ణ, మహ్మద్ ఇక్బాల్ ఇరువురు చిలమత్తూరు జడ్పీటీసి అనూష ఇంటిలో శుక్రవారంక చేతులు కలిపి ఒక్కటయ్యారు. ఇక స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా టీడిపి కంచుకోట హిందూపురం

జతకట్టిన బాలయ్య, ఇక్బాల్

నియోజక వర్గం చిలమత్తూరులో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలు కైవసం చేసుకోవడానికి బీసి వర్గం నుండి ప్రత్యేకకృషి చేసిన యాదవ్ బ్రదర్స్ నాగరాజు యాదవ్, లక్ష్మినారాయణ యాదవ్ నందమూరి బాలక్రిష్ణ, మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో టీడీపి కండువా వేసుకొని పార్టీలో చేరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత ఇక్బాల్ కి సముచిత స్థానం కల్పిస్తామని ఈసందర్భంగా బాలయ్య అన్నారు. మూడో సారి ముచ్చటగా గెలుస్తున్నానని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హిందూపురంలో నిర్వహించే ర్యాలీకి చిలమత్తూరు నుండి వేల సంఖ్యలో కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు రంగారెడ్డి, బేకరి గంగాధర్, శ్రీదేవి, గొల్ల అనూష, చౌడప్ప, అంజినప్ప, నందీశప్ప తో పాటు వేల సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఎన్నికల వ్యయ పరిశీలన

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

ఎన్నికల పరిశీలనను సంబంధిత అధికారులు పారదర్శకంగా చేపట్టాలని పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ కుమార్ ఐఆర్ఎస్ సూచించారు. లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని విభాగాలను జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల విధులు తదితర అంశాలపై కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు అనంతరం కలెక్టరేట్లోని ప్రత్యేక గది నుండి సీసీ కెమెరాలు ద్వారా ఏర్పాటుచేసిన జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో చేపట్టిన నిఘ వివరాలు పరిశీలించి చేపట్టిన చర్యల గురించి కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎన్నికల వ్యయ పరిశీలన విభాగం ఎం సి ఎం సి మీడియా సెంటర్ ఫిర్యాదుల పర్యవేక్షణ కంట్రోల్ కేంద్రం కాల్ సెంటర్ పనితీరు గురించి ఆరా తీశారు. రోజువారీగా నిర్దేశించిన నివేదికలు సీఈఓ కార్యాలయానికి ఎప్పటికప్పుడు సమర్పించాలని ఆదేశించారు. టీవీలు పత్రికలు సోషల్ మీడియాలో ప్రసారమయ్యే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రచార వ్యయాన్ని అభ్యర్థుల ఖర్చు గానే పరిగణించాలన్నారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, సీఈవో విజయ్ కుమార్, ఏవో రామాంజనేయరెడ్డి, నోడల్ అధికారి వెంకట చలపతి తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎన్నికల వ్యవ పరిశీలకులు

వైసిపి, బిజెపిలను గద్దె దించడమే లక్ష్యం

నామినేషన్ దాఖలు చేస్తున్న పుట్టపర్తి కాంగ్రెస్ అభ్యర్థి మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

కేంద్రంలో బిజెపిని, రాష్ట్రంలో వైసిపిని గద్దె దించడమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని పుట్టపర్తి కాంగ్రెస్ అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ఆయన శుక్రవారం తన అనుచరులతో వెళ్లి పుట్టపర్తిలో నిరాడంబరగా నామినేషన్లు దాఖలు చేశారు. మంది మార్బలం లేకుండా కేవలం అభ్యర్థి అతను బలపరిచే వ్యక్తులు, సిపిఎం నాయకులతో వెళ్లి ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇండియా వేదిక బలపడిందని అన్నారు. కేంద్రంలో బిజెపిని గద్దె దించి తీరుతామన్నారు. పుట్టపర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి తాను విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. వామపక్ష పార్టీలు, సిపిఎం నాయకుల మద్దతుతో ప్రజలకు వెళ్లి ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల్లోకి వెళ్తామని అన్నారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇప్పుడున్న పార్టీలలో ఎమ్మెల్యే టికెట్లు ఎంపీ టికెట్లు కొనుగోలు చేస్తున్నారని కానీ కాంగ్రెస్ పార్టీ ఒక రైతు బిడ్డకు టికెట్ ఇచ్చిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రెడ్డి, రఘువీరారెడ్డి, తనపై ఎంతో నమ్మకంతో ఈ అవకాశాన్ని ఇచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఇంతియాజ్, బ్యాళ్ల అంజి. పుట్టపర్తి మండల కన్వీనర్ పుట్ల గంగాధర్, కొత్తచెరువు నజీర్, ఓబులేసు, రమణ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



తెలుగు, కన్నడ భాషల సమ్మేళనం..



మడకశిర నియోజకవర్గ ముఖచిత్రం

మడకశిర నియోజకవర్గం

మడకశిర నియోజకవర్గం ప్రశాంతంతకు చిరునామాగా ఉంటుంది. సముద్ర మట్టానికి 627 అడుగుల ఎత్తులో ఈ ప్రాంతం ఉంది. జిల్లా భౌగోళిక పరిస్థితులకు భిన్నంగా కర్నాటక రాష్ట్ర వాతావరణానికి సామీప్యతగా ఉంటుంది. ఏ కాలంలో అయినా తెల్లదనంతో ఈ ప్రాంతం కన్పిస్తూ ఉండడం ఇక్కడి ప్రత్యేకత. గతంలో మడకశిర ప్రాంతాన్ని అనంత ఊటిగా పిలిచేవారు. తెలుగు, కన్నడ సంస్కృతుల మేళవింపు ఈ ప్రాంతంలో కన్పిస్తుంది. నియోజకవర్గానికి మూడు వైపులా కర్నాటక రాష్ట్రానికి చెందిన గ్రామాలే ఉన్నాయి. అందుకే ఈ ప్రాంతంలో కన్నడ భాష ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఇక్కడ ఉండేవారంతా తెలుగుతో పాటు కన్నడ భాషను మాట్లాడుతారు. కొన్ని మండలాల్లో కన్నడ ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. మడకశిర, రత్నగిరి, పేనుబండ కొండలపై నొళంబులు, పల్లవులు రాజులు నిర్మించిన రాతి కట్టడాలు, ఆలయాలు, కోటలు నేటికి మడకశిర ప్రాంతంలో కన్పిస్తాయి. రాజరిక వైభవాన్ని గుర్తుకు తెస్తూ చరిత్రకు ఆనవాళ్లుగా ఇవి నిలుస్తాయి.

ప్రజాశక్తి-మడకశిర

మడకశిర నియోజవకర్గం 1952లో ఆవిర్భవించింది. ఇప్పటి వరకు 14 సార్లు ఎన్నికల జరగ్గా 8 సార్లు కాంగ్రెస్, మూడు పర్యాయాలు టిడిపి, రెండు సార్లు స్వతంత్ర అభ్యర్థులు, ఒకసారి వైసిపి అభ్యర్థ విజయం సాధించారు. 1952లో జరిగిన తొలి ఎన్నికల్లో సిద్ధన్నగౌడ్ స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. 1962లో రాజారామ్ ఇండిపెండెంట్‌గా పోటీచేసి గెలుపొందారు. 1972లో యల్లప్ప కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచారు. 2009లో నియోజకవర్గం ఎన్నికల పునర్విభజనలో భాగంగా ఎస్సీలకు రిజర్వు అయ్యింది.

మడకశిర నుంచి రఘువీరారెడ్డి ప్రాతినిధ్యం

మడకశిర నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి, ప్రస్తుత రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. నియోజకవర్గానికి చెందిన ఈయన ఇక్కడి నుంచి రెండు సార్లు విజయం సాధించారు. 1989, 2004 మడకశిర నుంచి గెలుపొందారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్.రాజశేఖర్‌రెడ్డి క్యాబినెట్‌లో ఈయన మంత్రిగానూ పని చేశారు. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 2009లో మడకశిర ఎస్సీలకు రిజర్వుకావడంతో రఘువీరారెడ్డి కళ్యాణదుర్గం నుంచి పోటీ చేశారు. అక్కడ కూడా ఆయన గెలుపొంది, కిరణ్‌కుమార్‌రెడ్డి క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. ఈయనతో పాటు మడకశిర మండల పరిధిలోని కర్నాటక సరిహద్దున ఉన్న ఎర్రబొమ్మనహల్లి గ్రామానికి చెందిన వైవి.తిమ్మారెడ్డి, వైసి.తిమ్మారెడ్డి, వైటి.ప్రభాకర్‌రెడ్డిలు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు.

కోర్టు ఉత్తర్వులతో ఎమ్మెల్యే పదవి కోల్పోయిన ఈరన్న

కోర్టు ఉత్తర్వుల కారణంగా ఎమ్మెల్యే పదవి కోల్పోయిన తొలి ఎమ్మెల్యేగా మడకశిరకు చెందిన ఈరన్న నిలిచారు. 2014 ఎన్నికల్లో ఈయన టిడిపి అభ్యర్థిగా వైసిపికి చెందిన పలమనేరు తిప్పేస్వామిపై విజయం సాధించారు. ఎన్నికల నామినేషన్ సందర్భంగా ఈరన్న తనపై ఉన్న క్రిమినల్ కేసు, భార్య ప్రభుత్వ ఉద్యోగి అన్న సమాచారాన్ని పొందుపరచకుండా మోసం చేశారని వైసిపి అభ్యర్థి తిప్పేస్వామి ఉన్నత న్యాయ స్థానాన్ని ఆశ్రయించారు. కేసు పూర్వపరాలను పరిశీలించిన అనంతరం టిడిపి అభ్యర్థి ఈరన్న గెలుపు చెల్లదంటూ 2018 డిసెంబర్‌లో కోర్టు తీర్పు వెలువరించింది. రెండవ స్థానంలో నిలిచిన తిప్పేస్వామిని ఎమ్మెల్యేగా ప్రకటించారు. కోర్టు తీర్పు కారణంగా ఈరన్న తన పదవిని కోల్పోవాల్సి వచ్చింది.



మడకశిర కొండ

గెలిచినోళ్లదే సర్కారు..!

1983 నుంచి ఇదే ఆనవాయితీ
గుంతకల్లు, శింగనమల సెంటిమెంట్

ఎన్నికల వేళ కొన్ని సెంటిమెంట్లను నాయకులు నమ్ముతుంటారు. అవి తూచ తప్పకుండా అమలవుతుంటే స్థానికులు వాటిని బలంగా విశ్వసిస్తారు. అనంతపురం జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో ఇటువంటి సెంటిమెంట్ కొనసాగుతోంది. శింగనమల, గుంతకల్లు నియోజకవర్గాల్లో ఏ పార్టీ ఎమ్మెల్యే గెలుపొందితే ఆ పార్టీ అధికారంలోకి వస్తుందని భావిస్తుంటారు. విచిత్రంగా టిడిపి ఏర్పాటైనప్పటి నుంచి ఇలాగే జరుగుతూ వస్తోంది. దీంతో ప్రతి ఎన్నికల్లో జిల్లావాసుల దృష్టి ఈ రెండు నియోజకవర్గాలపై ఉంటుంది. ఇక్కడ ఆయా పార్టీల తరపున నిలబడిన అభ్యర్థుల బలాబలాలను కూడా పరిశీలిస్తారు. దీంతో ఏ అభ్యర్థి గెలుస్తారో అని అంచనా వేసి, రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమనే భావనలో ఉంటారు

ప్రజాశక్తి - అనంతపురం

గుంతకల్లు నియోజకవర్గం 2009లో ఏర్పడింది. ఇది పునర్విభజనకు ముందు గుత్తి నియోజకవర్గంగా ఉండేది. ఇక్కడ కూడా అదే సెంటిమెంట్ ఉంది. గుత్తిలో 1988లో పి. రాజగో పాల్ టిడిపి తరపున పోటీచేసి గెలవగా, అప్పుడు టిడిపి ప్రభుత్వం తొలిసారిగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. మళ్లీ 1985లో ఎన్.గాది లింగప్ప టిడిపి నుంచి పోటీచేసి గెలుపొందగా, అప్పుడు కూడా తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడింది. 1989లో అరికెరి జగదీష్ కాంగ్రెస్ నుంచి పోటీ చేసి గెలవగా, రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ వచ్చింది. 1994లో గాదిలింగప్ప, 1999లో ఆర్, సాయినాథ్ గౌడ్ టిడిపి తరపున పోటీచేసి గెలవగా రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. 2004లో ఎన్. నీలావతి, 2009లో గుంతకల్లు ఏర్పడిన తర్వాత మధుసూదనుప్తా కాంగ్రెస్ నుంచి పోటీ చేసి గెలవగా, కాంగ్రెస్ అధికారంలో కొనసాగింది. 2014 ఎన్నికల్లో జితేంద్రగౌడ్ టిడిపి నుంచి పోటీ చేసి గెలవగా టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టింది.2019 ఎన్నికల్లో వైసిపి నుంచి వై. వెంకటరామిరెడ్డి పోటీచేసి గెలువగా వైసిపి ప్రభుత్వం ఏర్పడిందిఎ

ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గమైన శింగనమలలో 1983 నుంచి ఏ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందితే ఆ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపడుతోంది. ఇక్కడ 1983లో పి. గురుమూర్తి టిడిపి తరపున పోటీచేసి గెలు పొందారు. మళ్లీ 1985లో కె. జయరాం టిడిపి తరపున విజయం సాధించారు. ఈ రెండు సందర్భాల్లో టిడిపి ప్రభుత్వం ఏర్పాటై, ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యారు. 1989లో కాంగ్రెస్ తరపున పోటీచేసిన పి. శమంతకమణి విజయం సాధించారు. అప్పుడు కాంగ్రెస్ అధికారం చేపట్టింది. ఆమె మంత్రి అయ్యారు. మళ్లీ 1994, 1999లో టిడిపి తరపున పోటీ చేసిన కె. జయరాం విజయం సాధించగా, రాష్ట్రంలోనూ టిడిపి అధికారంలో కొనసాగింది. ఇక 2004, 2009లో వరుసగా కాంగ్రెస్ తరపున బరిలో నిలిచిన డాక్టర్ సాకే శైలజానాథ్ విజయం సాదించగా, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. రెండోసారి గెలిచిన తర్వాత శైలజానాథ్ మంత్రిగా కూడా పనిచేశారు. గత 2014 ఎన్నికల్లో శమంతకమణి కుమార్తె యామినీబాల టిడిపి తరపున పోటీచేసి విజయం సాధించారు. రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని టిడిపి సర్కారు అధికారం చేపట్టింది. 2019లో వైసిపి తరుపున జొన్నలగడ్డ పద్మావతి విజయం సాధించగా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడింది.

ఈసారి శింగనమలలో టిడిపి నుంచి బండారు శ్రావణిశ్రీ, గుంతకల్లు నుంచి గుమ్మనూరు జయరాం పోటీ చేస్తున్నారు. వైసిపి నుంచి శింగనమలలో వీరాంజనేయులు, గుంతకల్లులో వై. వెంకట్రామిరెడ్డి పోటీ చేస్తున్నారు. ఈసారి వీరిలో ఎవరు గెలిచి, ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో అని ఆయా నియోజకవర్గాల ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

నామినేషన్ దాఖలు చేస్తున్న హిందూపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాలకృష్ణ

నామినేషన్ దాఖలు చేస్తున్న కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్

రెండో రోజు సత్యసాయి జిల్లాలో 18 నామినేషన్లు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జిల్లాలో రెండవ రోజు అసెంబ్లీ నియోజకవర్గాలలో 18 నామినేషన్లు దాఖలు అయినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్ నుంచి ఒక ప్రకటన విడుదల అయింది. పార్లమెంట్ స్థానానికి శుక్రవారం ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదన్నారు. రాప్తాడు, ధర్మవరం, హిందూపురం, కదిరి, మడకశిర అసెంబ్లీ నియోజకవర్గాలలో 18 నామినేషన్లు వచ్చాయన్నారు. రాప్తాడు ఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ తరపున ఎస్ మల్లికార్జున, వైసీపీ తరపున తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున ఆదిఆంధ్ర శంకరయ్య ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారన్నారు. పెనుకొండ నుంచి టిడిపి తరపున ఎస్ సవిత, వైసీపీ తరపున కెవి. ఉషాశ్రీ చరణ్ ఒక్కో సెట్, పుట్టపర్తి నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నారాయణస్వామి కాంగ్రెస్ పార్టీ తరపున డి మధుసూదన్ రెడ్డి, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా కుళ్లాయప్ప, ఎస్. గంగాధర్, ధర్మవరం నుంచి బహుజన సమాజ్ పార్టీ తరపున వినయ్ కుమార్, కదిరి నుంచి టిడిపి తరపున యశోదా దేవి ఒక సెట్, కందికుంట వెంకటప్రసాద్ ఒక సెట్, వైసీపీ తరపున బిఎస్ మక్బుల్, మడకశిర నియోజకవర్గంలో టిడిపి తరపున ఈ సునీల్ కుమార్ ఒక నామినేషన్ దాఖలు చేసినట్లు చెప్పారు.

పెనుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా సవితమ్మ

సోమందేపల్లి : పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా శుక్రవారం సవితమ్మ నామినేషన్ వేశారు. ఈ మేరకు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి అపూర్వభరత్‌కు ఒక సెట్ నామినేషన్ పత్రాలు అందజేశారు. ఆమె వెంట భర్త వెంకటేశ్వరరావు, నాయకులు మాధవనాయుడు, న్యాయవాది విశ్వనాథ్ ఉన్నారు.

పెనుకొండ వైసిపి తరపున కెవి.ఉషశ్రీచరణ్

సోమందేపల్లి : పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కెవి.ఉషశ్రీచరణ్ శుక్రవారం నామినేషన్ వేశారు. ఈ మేరకు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి అపూర్వభరత్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఆమె వెంట భర్త చరణ్‌రెడ్డి, కుమారుడు, కుమార్తె, వైసిపి సీనియర్ నాయకులు శివారెడ్డి ఉన్నారు.

పుట్టపర్తిలో నాలుగు నామినేషన్లు దాఖలు

పుట్టపర్తి రూరల్ : పుట్టపర్తి నియోజకవర్గంలో శుక్రవారం నాలుగు నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఒక కాంగ్రెస్ అభ్యర్థి, ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు ఎమ్మెల్యే స్థానానికి శుక్రవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేశారు. దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా కొత్తచెరువుకు చెందిన సీ కుల్లాయప్ప, వికలాంగుల సంఘం నాయకుడు పాముదుర్తి తనకంటి నారాయణస్వామి స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు, అదేవిధంగా కొత్తచెరువు కు చెందిన బొరుగుల గంగాధర్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. వీరి ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి తమ నామినేషన్లను దాఖలు చేశారు.

కందికుంట నామినేషన్ దాఖలు

కదిరి టౌన్ : కదిరి అసెంబ్లీ నియోజకవర్గంఉమ్మడి అభ్యర్థిగా పోటీచేస్తున్న కందికుంట వెంకట ప్రసాద్ తరపున ఆయన సతీమణి యశోదా దేవి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. కదిరి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నందు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వంశీకృష్ణకు కందికుంట యశోదమ్మ నామినేషన్ పత్రాలు అందజేశారు .ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అడ్వకేట్ ప్రభాకర్ రెడ్డి, గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు ఒక నామినేషన్ దాఖలు

ధర్మవరం టౌన్ : ధర్మవరం అసెంబ్లీ ఎన్నికల కోసం శుక్రవారం రెండో రోజు ఒక నామినేషన్ దాఖలయింది. 18వ తేదీ నుంచి నామినేషన్ల పర్వం మొదలవగా మొదటి రోజు ధర్మవరం సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేయగా రెండో రోజు బీఎస్పీ అభ్యర్థిగా సాకే వినయ్ కుమార్ తన నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. మొత్తంగా ఇప్పటివరకు రెండు నామినేషన్లు దాఖలైనట్లు ఆర్ఓ వెంకట శివరామిరెడ్డి తెలిపారు.

వైసిపి అభ్యర్థి నామినేషన్ దాఖలు

కదిరి టౌన్ : కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ శుక్రవారం ఒక సెట్టు నామినేషన్‌ను దాఖలు చేశారు.కదిరి ఆర్డీవో కార్యాలయం నందు నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వంశీకృష్ణకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పూల శ్రీనివాస్ రెడ్డి, అడ్వకేట్ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు మూడు నామినేషన్లు దాఖలు

హిందూపురం : రెండవ రోజు శుక్రవారం ఇద్దరు అభ్యర్థులు మూడు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. టిడిపి తరపున నందమూరి బాలకృష్ణ రెండు సెట్లు వేశారన్నారు. ఇతనితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి పార్టీ తరపున కోడుమూరు నౌషాద్ నామినేషన్ వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, లేపాక్షి, చిలమత్తూరు తహశీల్దార్లు బాల నరసింహులు, భాగ్యలత, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ రెడ్డి శేఖర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేస్తున్న పెనుకొండ వైసిపి అభ్యర్థి ఉషశ్రీ చరణ్

కందికుంట తరపున నామినేషన్ దాఖలు చేస్తున్న యశోదదేవి

బాలకృష్ణ కంటే భార్య వసుంధర ఆస్తులే ఎక్కువ..!

ప్రజాశక్తి - హిందూపురం

సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురం అసెంబ్లీ స్థానానికి మూడోసారి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు సందర్భంగా ఎన్నికల అఫిడవిట్ సమర్పించిన బాలకృష్ణ అందులో తన ఆస్తులు, అప్పుల వివరాలు సమర్పించారు. ఎన్నికల ఆఫిడివిట్‌లో నందమూరి బాలకష్ణ వెల్లడించిన వివరాల ప్రకారం ఆయన ఆస్తుల విలువ రూ.81.63 కోట్లు, బాలకృష్ణ సతీమణి నందమూరి వసుంధర దేవి ఆస్తుల విలువ రూ.140 కోట్ల 38 లక్షల 83 వేలు. బాలయ్య కొడుకు మోక్షజ్ఞ ఆస్తుల విలువ రూ.58 కోట్ల 63 లక్షల 66 వేలుగా చూపారు. అప్పుల సంగతికి వస్తే బాలయ్య రూ. 9 కోట్ల 9 లక్షల 22 వేలు, వసుంధర పేరిట రూ.3 కోట్ల 83 లక్షల 98 వేలు అప్పు ఉన్నట్లు బాలకృష్ణ అఫిడవిట్ లో పేర్కొన్నారు.